మీ గళం..మా కళం...

# నమస్తే హైదరాబాద్

NAMASTHE HYDERABAD

తెలుగు దిన పత్రిక

RNI No: APTEL/2012/45237

| రంగారెడ్డి | బుధవారం | 30-07-2025 | సంపుటి : 14 | సంచిక :54 | పేజీలు :8 | వెల : 3 రూ |
|---|---|---|---|---|---|---|
| RangaReddy | Wednesday | 30-07-2025 | Volume :14 | Issue:54 | Pages:8 | Cost : 3 |


విలేకరులు కావలెను

నిత్యనూతనంగా వెలువడుతూ
విశేష ప్రజాధరణ పొందుతున్న
నమస్తే హైదరాబాద్
తెలుగు దిన పత్రికకు
తెలంగాణ రాష్ట్రంలోని అన్ని
జిల్లా, మండల కేంద్రాలలో
విలుకరులు కావలెను.

సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

## హైదరాబాద్ అభివృద్ధిపై సీఎం స్పెషల్ ఫోకస్




హైదరాబాద్: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇవాళ(మంగళవారం జులై 29) రాష్ట్ర సచివాలయంలో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులతో పలు కీలక అంశాలపై చర్చించారు. హైదరాబాద్‌ని కాలుష్యరహితంగా మార్చేందుకు అవసరమైన సంస్కరణలు తీసుకురావాలని అధికారులని ఆదేశించారు. వచ్చే 25 ఏళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు సీఎం రేవంత్‌రెడ్డి. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, అండర్ గ్రౌండ్ విద్యుత్ కేబులింగ్‌లని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి మార్గ నిర్దేశం చేశారు. కోర్ అర్బన్ రీజియన్‌లో కాలుష్య నియంత్రణకు శాశ్వత పరిష్కారం చూపాలని.. ఇందుకు సంబంధించి ఢిల్లీ, బెంగళూరు, చెన్నై లాంటి నగరాల్లో సమస్యలను అధ్యయనం చేయాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌కు అలాంటి పరిస్థితి రాకుండా పరిష్కార మార్గాలను సిద్ధం చేయాలని సూచించారు. మౌలిక సదుపాయాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

### బీసీ రిజర్వేషన్లపై బీఆర్ఎస్ కార్యాచరణ..

## రంగంలోకి కేసీఆర్



హైదరాబాద్: బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ పోరుబాట పట్టనుంది. ఇందులో భాగంగానే బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రంగంలోకి దిగనున్నట్లు తెలుస్తోంది. ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. ఈ క్రమంలో కేసీఆర్ నేతృత్వంలో బీఆర్ఎస్‌లోని బీసీ నేతలతో కలసి ఢిల్లీలో రాష్ట్రపతిని కలవడానికి నయా ప్లాన్ చేశారు. ఆగస్ట్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడానికి ప్లాన్ చేసింది. కరీంనగర్ సభ వేదికగా బీసీ రిజర్వేషన్లకు తాము అనుకూలంగా ఉన్నామనే స్పష్టమైన ప్రకటన ఇవ్వాడానికి బీఆర్ఎస్ హై కమాండ్ ఓ కార్యాచరణ రూపొందించింది. ఈ సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పాల్గొననున్నారు. బీసీ రిజర్వేషన్ల గురించి కాంగ్రెస్, బీజేపీ నేతల వైఖరిని కేటీఆర్ ప్రశ్నించనున్నారు. కాగా, బీసీ రిజర్వేషన్ల కోసం బీఆర్ఎస్ కార్యాచరణ రూపొందించింది. తెలంగాణ భవన్‌లో ఇవాళ(మంగళవారం జులై 29) బీఆర్ఎస్ బీసీ నాయకుల సమావేశం జరిగింది. కాంగ్రెస్‌కు పోటీగా ఢిల్లీ వెళ్లి రాష్ట్రపతిని కలవాలని బీఆర్ఎస్ హై కమాండ్ నిర్ణయం తీసుకుంది. బీసీ రిజర్వేషన్ల కోసం ఆగస్ 8వ తేదీన కరీంనగర్‌లో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ నిర్వహించడనికి ప్లాన్ చేసింది. ఈ క్రమంలో తెలంగాణ భవన్‌లో మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మీడియాతో మాట్లాడారు. బీసీ బిల్లుపై కాంగ్రెస్, బీజేపీలు కలసి డ్రామాలాడుతున్నాయని ఆరోపించారు. ఈ నెపాన్ని కేంద్ర ప్రభుత్వంపై నెట్టి కాంగ్రెస్ తప్పుకుంటోందని మండిపడ్డారు. బీసీల పట్ల చిత్తశుద్ధి ఉంటే.. మిగిలిన మూడు మంత్రి పదవులను బీసీలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఢిల్లీలో డ్రామాలు ఆపాలని తలసాని శ్రీనివాస్ యాదవ్ హితవు పలికారు.

## రేవంత్ ప్రభుత్వంపై టీ బీజేపీ చీఫ్ ప్రశ్నల వర్షం



ఖమ్మం: జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నారని.. అభివృద్ధి మాత్రం లేదని బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. కేంద్రప్రభుత్వం ఇచ్చే నిధులతో ఖమ్మం జిల్లాలో కోట్లాది రూపాయల అభివృద్ధి జరుగుతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఏ ఎన్నికలైనా బీజేపీ అభ్యర్థులదే విజయమని జోస్యం చెప్పారు. ఖమ్మం జిల్లా కమ్యూనిస్టుల గడ్డ కాదని.. ఇకపై బీజేపీ అడ్డా కాబోతోందని ఉద్ఘాటించారు. ఖమ్మం జిల్లాలో చాలామంది కమ్యూనిస్టులు తనకు టచ్‌లో ఉన్నారని తెలిపారు. కమ్యూనిస్టులు బీజేపీలోకి

2 లో

### సిందూర్ శపథాన్ని నెరవేర్చాం..

## అందుకే ఈ విజయోత్సవం




న్యూఢిల్లీ: ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని, ఈ విజయానికి సంకేతంగా పార్లమెంటులో భారత్ విజయోత్సవాలు చేసుకుంటోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 140 కోట్ల మంది భారతీయులు తనపై నమ్మకం ఉంచారని, సిందూర్ శపథాన్ని నెరవేర్చామని చెప్పారు. ఆపరేషన్ సిందూర్, పహల్గాం ఉగ్రదాడి ఘటనపై లోక్‌సభలో రెండోరోజైన మంగళవారం నాడు జరిగిన చర్చలో ప్రధాని మోదీ మాట్లాడారు. భారత సేనల శౌర్య, ప్రతాపాలు, ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసినందుకు, ఉగ్రవాదులను మట్టుబెట్టినందుకు పార్లమెంటులో ఈ వియోత్సవాలు చేసుకుంటున్నామని చెప్పారు.త్రివిధ దళాలకు సంపూర్ణ స్వేచ్ఛనిచ్చామని మోదీ తెలిపారు. భారత సైన్యం పాక్‌లో ఉగ్రవాద స్థావరాలను మట్టుబెట్టిందని, ఊహలకు కూడా అందని విధంగా టెర్రరిస్టులను శిక్షించామని, ఆపరేషన్ సిందూర్‌తో ఉగ్రవాదులను మట్టిలో కలిపేశామని అన్నారు. ఏప్రిల్ 22న కేవలం 22 నిమిషాల్లో ఆపరేషన్ పూర్తి చేశామన్నారు. మతాల మధ్య చిచ్చుపెట్టేందుకే పహల్గాం దాడి జరిగిందని చెప్పారు.ఆపరేషన్ సిందూర్ ఆపాలని ప్రపంచంలో ఏ నేతా తనకు చెప్పలేదని మోదీ స్పష్టం చేశారు. మే 9న పెద్దఎత్తున దాడి జరగబోతోందని అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఫోన్ చేశారని.. దీనికి పాక్ భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుందని జేడీ వాన్స్‌కు తెలిపినట్లు మోదీ చెప్పారు. బుల్లెట్‌కు సమాధానం బుల్లెట్‌తోనే చెబుతామని.. పాకిస్థాన్‌కు ఎవరూ సాయం చేసినా ఊరుకునేది లేదని చెప్పారు. పాకిస్థాన్ ఎలాంటి కుయుక్తులు పన్నినా మళ్లీ ఆపరేషన్ సిందూర్ కొనసాగుతుందని లోక్‌సభలో మోదీ తేల్చి చెప్పారు.

## నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల




నాగార్జునసాగర్/ శ్రీశైలం జులై 29: ఒక వైపు భారీ వర్షాలు మరోవైపు ఎగువ నుంచి వస్తున్న భారీ వరదల కారణంగా నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండను తలపిస్తుంది. దీంతో మంగళవారం ప్రాజెక్ట్ క్రస్ట్ గేట్లను పలువురు ఉన్నతాధికారుల సమక్షంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, అడ్లూరి లక్ష్మణ ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. ప్రాజెక్ట్ పూర్తి సామర్థ్యం 590.00 అడుగులకుగాను ప్రస్తుతం 586.60 అడుగులకు చేరింది.

ప్రాజెక్ట్ గేట్లు ఎత్తిన నేపథ్యంలో.. దిగువ భాగంలోని నది పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా దాదాపు 18 ఏళ్ల తర్వాత.. నెల ముందుగానే నాగార్జునసాగర్ నుంచి నీటిని విడుదల చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. సాగర్ గేట్లు ఎత్తడం చాలా సంతోషంగా ఉందన్నారు.నాగార్జునసాగర్ మనకు ఆధునిక దేవాలయమని అభివర్ణించారు. సాగర్‌కు అప్పటి ప్రధాని నెహ్రూ పునాది వేస్తే.. ఇందిరాగాంధీ ప్రారంభించారని చెప్పారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ ద్వారా 26 లక్షల ఎకరాల ఆయుకట్టుకు నీరు అందుతుందని తెలిపారు.మరోవైపు.. శ్రీశైలం జలాశయానికి సైతం భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. దీంతో ఆరు గేట్లను 10 అడుగుల మేర ఎత్తి స్పిల్‌వే ద్వారా నీటిని నాగార్జున సాగర్‌కు విడుద చేస్తున్నారు. జూరాల, సుంకేశుల ప్రాజెక్టుల నుంచి శ్రీశైలం జలాశయానికి 2,29,743 క్యూసెక్కులు నీరు వచ్చి చేరుతోంది. శ్రీశైలం నుంచి ఔట్ ఫ్లో 2,48,900 క్యూసక్కులుగా ఉంది. ఇక ఆరు స్పిల్ వే గేట్ల ద్వారా

2 లో

## 22 మంది చిన్నారులను దత్తత తీసుకోనున్న కాంగ్రెస్ అగ్రనేత



జమ్మూకశ్మీర్‌లోని పూంఛ్ జిల్లాలో ఆపరేషన్ సిందూర్ సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో తల్లిదండ్రులను కోల్పోయిన చిన్నారుల విషయంలో కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ గొప్ప మనసు చాటుకున్నారు. ఈ సంఘటనలో ప్రభావితమైన 22 మంది చిన్నారులను రాహుల్ దత్తత తీసుకోనున్నారు. ఈ విషయాన్ని జమ్మూ కశ్మీర్ కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ అధికారికంగా వెల్లడించారు. రాహుల్ గాంధీ వారు పిల్లలు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసే వరకు వారి విద్య, వైద్యం, జీవనోపాధి ఖర్చులను భరించనున్నారని తెలిపారు. ఇటీవల సరిహద్దు గ్రామాల్లో పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీ పూంఛ్‌లోని క్రైస్ట్ పబ్లిక్ స్కూల్‌ను సందర్శించారు. అక్కడ తల్లిదండ్రులను కోల్పోయిన విద్యార్థులను కలుసుకుని వారి పరిస్థితి తెలుసుకుని.. చలించిపోయారు. వెంటనే సహాయం అందించేందుకు లిస్ట్ తయారు చేయాలని రాష్ట్ర పార్టీ నేతలకు ఆదేశించారని హమీద్ చెప్పారు.ఇప్పటికే 22 మంది పిల్లల జాబితా సిద్ధమైందనీ, త్వరలోనే తొలివిడత సహాయాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి భారత బలగాలు 'ఆపరేషన్ సిందూర్' ద్వారా బలమైన బదులు ఇచ్చాయి. ఆ అనంతరం పాకిస్తాన్ ప్రతిస్పందనగా సరిహద్దు గ్రామాలపై దాడులకు పాల్పడింది. పూంఛ్ ప్రాంత ప్రజలు ఈ దాడుల్లో అత్యధికంగా ప్రభావితమయ్యారు. 25 మందికి పైగా అక్కడ ప్రాణాలు కోల్పోయారు.

# రేవంత్ ప్రభుత్వంపై టీ బీజేపీ చీఫ్ ప్రశ్నల వర్షం

రావాలని స్వాగతం పలికారు. ఇవాళ(మంగళవారం) ఖమ్మం జిల్లాలో రామచంద్రరావు పర్యటించారు. ఖమ్మం నగరంలో రామచంద్రరావు రోడ్ షో నిర్వహించారు. నగరంలోని సప్తపది ఫంక్షన్ హాల్‌లో బీజేపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా రామచంద్రరావు ఏబీఎన్‌తో మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రానికి కేంద్రప్రభుత్వం అందజేస్తున్న యూరియా లెక్కలకు సంబంధించి రేవంత్ ప్రభుత్వం తప్పుడు లెక్కలు చెబుతోందని రామచంద్రరావు ఆరోపించారు. తెలంగాణకు ఖరీఫ్ సీజన్‌కు ఇప్పటివరకు 6.14 లక్షల మెట్రిక్ టన్నుల యూరియాని కేంద్రప్రభుత్వం అందజేసిందని స్పష్టం చేశారు. ఇంకా ఎంత యూరియా కావాలంటే అంత ఇచ్చేందుకు మోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పుకొచ్చారు. రబీ సీజన్ 2004-2005లో 9 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరం ఉందని... కానీ తెలంగాణలో 12.5 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడు యూరియా లేదని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని.. రబీలో అదనంగా ఉన్న యూరియా ఇప్పుడు ఎందుకు లేకుండా పోయిందని.. ఎందుకు కొరత వచ్చిందో రేవంత్ ప్రభుత్వం పరిశీలించుకోవాలని సూచించారు. రాజకీయాల కోసం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ధ్వజమెత్తారు. తాను చెప్పింది తప్పయితే తాను తన పదవికి రాజీనామా చేస్తానని.. మీది తప్పు అయితే మీరు రాజీనామా చేస్తారా అని తుమ్మలకు సవాల్ చేశారు. తుమ్మల తనకు మిత్రులే అది తర్వాత సంగతి అని చెప్పుకొచ్చారు రామచంద్రరావు.బీసీ రిజర్వేషన్ విషయంలో తాము చిత్తశుద్ధితో ఉన్నామని రామచంద్రరావు నొక్కిచెప్పారు. బీసీ రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ బీసీలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తోందని ఆక్షేపించారు. బీసీలకు అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఏ పార్టీలో అయినా ఆ పార్టీ నాయకుడు లేదా ముఖ్యమంత్రి స్థాయి నేతలు ఆయా రాష్ట్రాల్లో పాదయాత్రలు చేస్తారని.. కానీ కాంగ్రెస్‌లో ఆ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ జయంతి నటరాజన్ పాదయాత్ర చేస్తున్నారని ఎద్దేవా చేశారు. దీన్ని బట్టి కాంగ్రెస్‌లో ఏం జరుగుతుందో అర్థమవుతోందని విమర్శించారు. బీసీ రిజర్వేషన్లపై కాంగ్రెస్ వైఖరిని వ్యతిరేకిస్తున్నామని అన్నారు. 42 శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు. కాంగ్రెస్‌ది బీసీ రిజర్వేషన్ కాదని.. ముస్లింల రిజర్వేషన్ అని ఆరోపించారు. కాంగ్రెస్ బీసీలను మోసం చేస్తోందని విమర్శించారు. తాము ముస్లింల రిజర్వేషన్‌కు వ్యతిరేకం కాదని క్లారిటీ ఇచ్చారు. ముస్లింలకు ఓబీసీ రిజర్వేషన్ అమలు చేయాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏం చేస్తుందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ఖమ్మం, నల్గొండ బ్యాచ్ ముఖ్యమంత్రిని సరిగా పని చేయనీయటం లేదని రామచంద్రరావు విమర్శలు చేశారు.

## నాగార్జునసాగర్ నుంచి నీటి విడుదల

1,62,942 క్యూసెక్కులు నీరు విడుదల చేస్తున్నారు. అలాగే పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ నుంచి 20 వేల క్యూసెక్కులు, ఎడమ గట్టు విద్యుత్ కేంద్రం నుంచి 35,315 క్యూసెక్కులు, కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి 30,643 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. అదీకాక శ్రీశైలం పూర్తి స్థాయి నీటి మట్టం 885 అడుగులు కాగా ప్రస్తుతం 883 అడుగులకు చేరింది. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా ప్రస్తుతం 204.78 టీఎంసీలుగా కొనసాగుతోంది.

## పన్నాల కొండల రెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన నర్సింగ్ రావు



**ఘట్కేసర్ జూలై 29 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఔషపూర్ గ్రామం బి ఆర్ ఎస్ పార్టీ ఘట్ కేసర్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా నమస్తే హైదరాబాద్ రిపోర్టర్ నర్సింగరావు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు .

## చట్టాలపై అవగాహన బాధ్యత

నారాయణపేట, జూలై 29: మహిళా చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ప్రతీ ఒక్కరి బాధ్యత అని షీటీం నారాయణపేట జిల్లా ఇన్‌చార్జి ఎస్ఐ సునీత అన్నారు. మహిళా చట్టాలపై 'ఆంధ్రజ్యోతి' ఆధ్వర్యంలో నారాయణపేట శ్రీసాయి జూనియర్ కళాశాలలో మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సుకు ప్రిన్సిపాల్ రామకృష్ణ అధ్యక్షత వహించారు. సునీత, టౌన్ ఎస్ఐ వెంకటేశ్వర్లు, మహిళా ఎస్ఐ గాయత్రి ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఎస్పీ యోగేష్ నేతృత్వంలో షీ టీమ్ పోలీస్ విభాగం మహిళల భద్రత కోసం నిరంతరం కృషి చేస్తోందన్నారు. వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలకు అడ్డుకట్ట వేసే శక్తిగా షీటీం నిలుస్తోందన్నారు. అమ్మాయిలకు ఏ సమస్య ఎదురైనా లేదంటే అసౌకర్యానికి గురైనా భయపడకుండా షీ టీమ్‌ను సంప్రదించాలన్నారు. 21వ శతాబ్దంలో ఉన్నా, మహిళలు ఇంకా భయంతో బతకాల్సి వస్తోందన్నారు. వీధుల్లో, బస్సుల్లో, కాలేజీల్లో, పనిచేసే చోట వారిపై వేధింపులు జరగడం బాధాకరమన్నారు. భారత రాజ్యాంగం, చట్టాలు మహిళల రక్షణ కోసం ప్రత్యేక శక్తిని అందిస్తున్నాయన్నారు. వేధింపులు ఎదురైతే వెంటనే డయల్ 100 లేక షీ టీమ్ నంబర్ 8712670398కు కాల్ చేయాలన్నారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. జీపీఎస్ ట్రాకింగ్ యాప్‌లు ఉపయోగించుకుంటే మీ లోకేషన్ మీ కుటుంబ సభ్యులకు తెలుస్తుందన్నారు. మహిళల భద్రత అందరిదని, చట్టాలపై పరిజ్ఞానం, నైతిక ధైర్యం, సామాజిక స్ఫూర్తి ఉంటేనే మన సమాజం నిజమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. భద్రత మన హక్కు అని, న్యాయం కోసం నడవాలని చెప్పారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలన్నారు.

# కస్తూర్బా పాఠశాల, ప్రాథమిక వైద్యా ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్





**దేవరుప్పుల ( నమస్తే హైదరాబాద్ ):** దేవరుప్పుల మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం ను తనిఖీలు చేసి వంటలను సందర్శించి పరిశుభ్రతను పరిశీలించారు . ఫుడ్ కమిటీ విద్యార్థినిలతో మాట్లాడారు. భోజనం నాణ్యత ఉన్నదా విద్యార్థినిలు అందరూ హాజరవుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లలో సిబ్బంది హాజరును పరిశీలించారు. విద్యార్థులు అందరూ తప్పనిసరిగా హాజరు కావాలని తెలిపారు. విద్యార్థులు గదులను పరిశీలిస్తూ సమస్యలను గ్రహించి అదనపు గదుల నిర్మాణం కొరకు చర్యలు తీసుకుంటామన్నారు. భవనాన్ని పరిశీలిస్తూ ఇంజనీరింగ్ అధికారులను మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం లో తనిఖీలు చేసిన అదనపు కలెక్టర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. రిజిస్టర్లను పరిశీలిస్తూ సిబ్బంది అందుబాటులో ఉండాలని ఓపి నమోదుపై దృష్టి పెట్టాలన్నారు. వార్డులను పరిశీలిస్తూ ఆసుపత్రిని పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. స్టోర్ రూమ్స్ పరిశీలించి మందులు స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. సీజన్ ల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం. చేనేత పింఛన్ల పంపిన కార్యక్రమంలో పాల్గొని వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటారు. సిబ్బంది హాజరు పరిశీలించారు పాటిస్తున్నారా వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు.

అదనపు కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి ఉద్యాన శాఖ అధికారి బి. శ్రీధర్ రావు, కెజిబివి ప్రత్యేక అధికారి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి గౌసియా బేగం, ఎంపీడిఓ, పి.హెచ్.సి , డాక్టర్ లు, వైద్య సిబ్బంది, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్లోని కూరగాయల మార్కెట్ సిసి రోడ్ మరియు ఇన్నర్ రోడ్స్ శంకుస్థాపన చేసిన కార్పొరేటర్లు విజయశ్రీ రజాలి, జక్కుల రవీందర్





**కాజీపేట జులై 29 (నమస్తే హైదరాబాద్) :** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 63వ డివిజన్ లోని కూరగాయల మార్కెట్ సిసి రోడ్డు మరియు ఇన్నర్ రోడ్స్ కార్యక్రమానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించిన 63 62 డివిజన్ కార్పొరేటర్లు విజయ సయ్యద్ రజాలి జక్కుల రవీందర్ యాదవ్ ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ 40 లక్షలతో ఈ యొక్క అభివృద్ధి కార్యక్రమానికి నిధులు మంజూరు చేసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ అధ్యక్షులు బిక్షపతి ఏసు సాంబయ్య విజయ్ చిన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పోగుల రాకేష్ బర్లా సరోజినీ రెడ్డి భద్రయ్య రాయి సయ్యద్ బబ్లు సయ్యద్ ఆసిఫ్ సిద్దిరాజ్ యాదవ్ నాయిని నరసింహారెడ్డి రవీందర్ రెడ్డి మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 29)**మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన బొంకూరి ముత్తమ్మ సోమవారం అనారోగ్యంతో మృతి చెందింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ ఆద్వర్యంలో ఆ పార్టీ నాయకులు మృతురాలి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామార్శించి, గ్రామశాఖ ఆద్వర్యంలో రూ.5 వేలు అర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కసిరెడ్డి రాంరెడ్డి, ఎర్ర యాదగిరి, పానుగంటి నర్సింహ్మారెడ్డి, రావుల సత్తయ్య, విశాఖ వెంకట్‌రెడ్డి, యాట భాస్కర్, ముదిరెడ్డి శేఖర్‌రెడ్డి, కల్లెట్లపల్లి రమేష్,అశోక్‌రెడ్డి, మందుల వెంకన్న, బాలరాజు, వెంకటయ్య, ఎర్ర సాయిలు, రామనర్సయ్య, యాకోబు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులు డైరీలు రాయడం అలవాటు చేసుకోవాలి

### డి.కొత్తపల్లి జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు జానకి



**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 29)** విద్యార్థులు డైరీలు రాయడం అలవాటు చేసుకోవాలని డి. కొత్తపల్లి జెడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయురాలు జానకి అన్నారు. మంగళవారం ఆమె పాఠశాలలో విద్యార్థులకు డైరీలు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థులు డైరీ రాయడం ద్వారా పాఠశాలలో జరిగే పాఠాలు అన్నింటిని మరచిపోకుండా మననం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. సూర్యాపేటలోని శాస్త్ర ఉన్నత పాఠశాల రాయిని గూడెం యాజమాన్యం వారి ఆర్థిక సహకారంతో విద్యార్థులకు డైరీలను పంపిణీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు , శ్రీనివాస్,కిష్టయ్య, వీరయ్య, హేమమాలిని, జానకి రాములు, సుధాకర్, వెంకటేశ్వర్లు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య సిబ్బంది విధిగా గ్రామాల్లో పర్యటించాలి

### సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి

### మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు

**నాగారం, నమస్తే హైదరాబాద్:(జులై 29)** ఆరోగ్య సిబ్బంది విధిగా గ్రామాల్లో పర్యటించాలని వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని మండల వైద్యాధికారి డాక్టర్ యనగందుల నాగరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందితో జన్ ఆరోగ్య సమితీ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్య సిబ్బంది విధిగా గ్రామాల్లో పర్యటించి గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు సీజనల్‌గా వచ్చే వ్యాధుల పట్ల వారికి అవగాహన కల్పించాలని సూచించారు. పాఠశాలల్లో విద్యార్థులు, గ్రామాల్లో ప్రజలకు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తి పరిశుభ్రత పాటించేలా అవగాన కల్పించాలన్నారు. వీధులలో చెత్త, చెదారం, నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని ప్రజలకు తెలియజేయాలన్నారు. వర్ష కాలంలో కలుషితమైన నీరు, ఆహారం తినడం వల్ల వచ్చే టైఫాయిడ్, నీళ్ల విరేచనాలు, బంక విరేచనాలు, కలరా వ్యాదులపై, దోమల ద్వారా వ్యాపించే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గున్యా, బోధ వ్యాధి, మెదడు వాపు వ్యాధి వంటి వ్యాదుల గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరికిషోర్‌శర్మ, హెచ్ఈవో బిచ్చునాయక్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలమ్మ, సూపర్‌వైజర్ రామచంద్ర, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# మండల ఫోటోగ్రాఫర్స్ నూతన మండల అధ్యక్షుడిగా ఇనుముల నాగరాజు



దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్): దేవరుప్పుల మండలం ఫోటోగ్రాఫర్స్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ మంగళవారం నూతన కమిటీ మండల ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడిగా ఇనుముల నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా నల్ల సతీష్. ప్రధాన కార్యదర్శి నోముల సతీష్ . కార్యదర్శి రెడ్డి రాజుల శ్రీకాంత్. కోశాధికారి బానోతు సంతోష్. గౌరవ అధ్యక్షుడు బండారి యాదగిరి. జిల్లా ముఖ్య సలహాదారుడు అమృత ఆంజనేయులు . జిల్లా కార్యవర్గ సభ్యులు గుగులోతు నరేందర్ నాయక్. కుటుంబ భరోసా అధ్యక్షుడు బానోత్ వీర నాయక్. నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన ఫోటోగ్రాఫర్ అధ్యక్షుడు ఇనుముల నాగరాజు మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఫోటోగ్రాఫర్లకు తక్షణమే ఇన్సూరెన్స్ కల్పించాలని. అలాగే కలర్ పెయింటింగ్ డబ్బాలకు జీఎస్టి తగ్గించాలని డిమాండ్ చేశారు. ఫోటోగ్రాఫర్లపై జిఎస్టి తగ్గించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో, ఫోటోగ్రాఫర్ సభ్యులు వెంకటేష్, సోమేశ్, సుధీర్, నాగేష్, యాకేష్, తదితరులు,పాల్గొన్నారు.

# ఉప్పల్ డివిజన్ అభివృద్ధికి 7.39 కోట్లు మంజూరు

## – త్వరలో పనులు ప్రారంభిస్తాం:కార్పొరేటర్ రజితా రెడ్డి



**ఉప్పల్, జూలై 29 ( నమస్తే హైదరాబాద్):** ప్రజా ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి ఉప్పల్ డివిజన్ కు భారీగా నిధులను మంజూరు చేస్తున్నారు. నాడు మల్కాజిగి ఎంపీగా ఉన్నప్పుడు ఈ ప్రాంత సమస్యలు తెలిసిన వ్యక్తిగా నేడు ముఖ్యమంత్రిగా రేవంత్రెడ్డి ఉప్పల్ ప్రాంత అభివృద్ధికి రూ.7.39 కోట్ల నిధులను మరోసారి కేటాయించినట్లు త్వరలోనే పనులు ప్రారంభిస్తామని ఉప్పల్ డివిజన్ కార్పొరేటర్ రజిత రెడ్డి వెల్లడించారు. మంగళవారం కార్పొరేటర్ మాట్లాడుతూ ఉప్పల్ డివిజన్లోని న్యూ విజయపురికాలనీ, సరస్వతికాలనీ, సెవెన్హెల్స్కాలనీ, గణేష్నగర్, శాంతినగర్, పద్మావతికాలనీలలో సీసీ రోడ్ల పనులకు రూ.1.82 కోట్లు, ఉప్పల్హాల్స్ ఆర్సీసీ పైపులైను నిర్మాణానికి రూ.65 లక్షలు, శ్రీరమణపురంలో ఆర్సీసీ పైపులైను నిర్మాణానికి రూ.98లక్షలు, సౌత్ స్వరూప్నగర్ ఆర్సీసీ పైపులైను నిర్మాణానికి రూ.96లక్షలు, మాల బస్తీలో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.32లక్షలు, సత్యనగర్లో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.20లక్షలు, విజయపురికాలనీలో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ. 20లక్షలు, శాంతినగర్లో కమ్యూనిటీహాల్ బ్యాలెన్సు పనికి రూ.15 లక్షలు, గణేష్నగర్లోని ఎస్సీ, ఎస్టీ శ్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు, హనుమాన్నగర్ లోని హిందూ శ్మశాన వాటికలో వివిధ రకాల అభివృద్ధి పనులకు రూ.90 లక్షలు, వెంకటేశ్వరకాలనీలోని ముదిరాజ్ శ్మశాన వాటికలో వివిధ రకాల పనులకు రూ.31లక్షలు కేటాయించి నట్లు కార్పొరేటర్ రజిత రెడ్డిలు తెలిపారు. పనులను త్వరలోనే ప్రారంభిస్తామని చెప్పారు.

# లక్ష్మణ్ భౌతికకాయానికి రెవిన్యూ సిబ్బంది నివాళి



**ఉప్పల్, జూలై 29 ( నమస్తే హైదరాబాద్):** ఉప్పల్ లోని భరత్ నగర్ కు చెందిన లక్ష్మణ్ (58) గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఉప్పల్ డిప్యూటీ తాసిల్దార్ డి.సునీల్ కుమార్ తో పాటు రెవెన్యూ సిబ్బంది మంగళవారం ఉదయం ఓల్డ్ భరత్ నగర్ లోని ఆయన నివాసానికి వెళ్లి లక్ష్మణ్ మృతదేహానికి నివాళు లర్పించి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపి ఆర్థిక సాయం అందజేశారు. ఎమ్మార్వో కార్యాలయంలో గత కొన్ని సంవత్సరాలుగా పొరుగు సేవలు ఉద్యోగిగా విశేష సేవలందించారు. ఆయన చేస్తే సేవలను ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది గుర్తు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో ఉప్పల్ రెవెన్యూ సిబ్బంది నాగలక్ష్మి,అనంతరాములు, అలివేలు,విజయలక్ష్మి,స్వాతి, లక్ష్మి,స్వామి,బాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం ఎందుకు

## అధికారుల పై అసహనం వ్యక్తం చేసినఎమ్మెల్యే




**కూకట్పల్లి (నమస్తే హైదరాబాద్):** మంగళవారం ఎం.ఎల్.ఎ మాధవరం కృష్ణారావు కూకట్ పల్లి మెట్రో పార్క్ వద్ద ఎం.ఎల్.ఎ క్యాంప్ కార్యాలయంలో ఇంజినీరింగ్, వాటర్ వర్క్స్, ఎస్.ఎన్.డి.పి, జి.హెచ్.ఎం.సి, హెచ్.ఎం.డి.ఏ,అధికారులతో నియోజకవర్గంలోని సమస్యల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇందులో ప్రధానంగా నియోజకవర్గంలోని నాళాలు డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కొరకై గతంలోనే 103 కోట్లు నిధులు కేటాయించామని కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ముఖ్యంగా రామారావు నగర్ నాల అభివృద్ధి విషయంలో అలాగే భరత్ నగర్ వద్ద నాల నిర్మాణంలో మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్ లోని దీన్ దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని మరియు కే పి హెచ్ బి డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్లైన్ నిర్మాణం డ్రైనేజ్ అభివృద్ధి కొరకు కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని అన్నారు. కే పి హెచ్ బి డివిజన్లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారవుతుందని కే.పి.హెచ్.బి లో ముఖ్యంగా హాస్టల్స్ వల్ల సమస్య తలెత్తుతుంది, 1800 హాస్టల్స్ ఉన్నాయి, ఎలాంటి పర్మిషన్ లేవు టౌన్ ప్లానింగ్ వాళ్ళు విచ్చల విడిగా పర్మిషన్లు ఇస్తున్నారు, కాంట్రాక్టర్ లు జాప్యం వహిస్తున్నారు, వారికి నోటీసులు ఇచ్చి వదిలేస్తున్నారు, బ్లాక్ లిస్ట్ లో పెట్టండి, అధికారుల కి ఏదైనా వర్క్ స్టార్ట్ అయ్యే ముందు సమాచారం ఉండదు,
కార్పొరేటర్ల కు గౌరవం లేదు,
కూకట్ పల్లి కి ఫండ్ విషయంలో లో అన్యాయం జరింగింది.పక్క నియోజక వర్గంలో మంచి రోడ్లు తవ్వి రోడ్లు వేస్తున్నారు అని ఆరోపించారు.

బాలనగర్ డివిజన్ ఇందిరానగర్ ,శ్రీశ్రీ నగర్ లో రోడ్లు, డ్రైనేజ్ వ్యవస్థను త్వరగా పూర్తి చేయాలని అన్నారు. ఎక్కడికక్కడ వీధి దీపాలు పునరుద్ధరించాలని తెలిపారు.గత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో కూకట్పల్లి నియోజకవర్గంలో డ్రైనేజ్ వ్యవస్థ దాదాపు 80% పూర్తి చేసుకున్నామని అలాగే వాటర్ వర్క్స్ పనులు 90% పూర్తి చేసుకున్నామని ఆనాడు త్వరితగతిన పనులు పూర్తి చేసుకోబట్టే ఈరోజు నాడు నియోజకవర్గంలో కొంత మేర అయిన ఊపిరి పీల్చుకోగలుగుతున్నామని అన్నారు. ఎక్కడైనా నిధుల ఇబ్బంది ఉంటే తమకు తెలియజేయాలని నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లో నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజ్ ,నాలాల విషయంలో అలసత్వం వహించవద్దని.అలాగే నూతనంగా మంజూరు అయిన పనులకు త్వరగా టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభం అయ్యేలా వెంటనే చర్యలు తీసుకోవాలని పనులు త్వరగా పూర్తిచేసి తదుపరి సమావేశానికి సిద్ధంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు ముద్దాం నరసింహ యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, సభిహ గౌసుద్దీన్, మందడి శ్రీనివాసరావు ,పగుడాల శిరీష బాబురావు,మేడ్చల్ జిల్లా మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ గౌసుద్దీన్,మాజీ కార్పొరేటర్ తూము శ్రవణ్ కుమార్ , పగడాల బాబురావు , మరియు ఇంజనీరింగ్ ,వాటర్ వర్క్స్, హెచ్ఎండిఏ, ఎస్.ఎన్.డి.పి ,జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# కార్యకర్తల కోసం ప్రత్యేక యాప్.. టీడీపీ నేతలకు సినిమా చూపిస్తామన్న జగన్..

ఏపీలో రాజకీయాలు రసవత్తరంగా సాగుతున్నాయి. అధికార %-% విపక్ష నేతలు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ పొలిటికల్ హీట్ పెంచుతున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి వైసీపీ కార్యకర్తలపై అక్రమ కేసులు బనాయిస్తున్నారని.. వేధింపులకు గురిచేస్తున్నారనేది వైసీపీ వాదన. తాము అధికారంలో వచ్చాక అసలుకు వడ్డీ కలిపి తీర్చుకుంటామంటూ వైసీపీ నేతలు కామెంట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో వైసీపీ చీఫ్ జగన్ సంచలన నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ నేతలపై ప్రభుత్వ వేధింపులకు సంబంధించి ప్రత్యేక యాప్ తీసుకొస్తున్నట్లు తెలిపారు. కార్యకర్తలను ఎవరైన వేధిస్తే ఆ వివరాలను యాప్లో నమోదు చేయాలని సూచించారు. పార్టీ డిజిటల్ లైబ్రరీలో అన్నీ సేవ్ చేసి.. అధికారంలోకి రాగానే వేధించిన వాళ్లందరికీ సినిమా చూపిస్తామని హెచ్చరించారు. వైసీపీ పీఏసీ సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు.రాష్ట్రంలో టీడీపీ భయానక వాతావరణ సృష్టిస్తోందని జగన్ మండిపడ్డారు. వైసీపీ సీనియర్ నేతలను అక్రమ కేసులు పెట్టి వేధింపులకు పాల్పడుతుందని ఆరోపించారు. ఇదే పద్ధతి కొనసాగితే తాము అధికారంలోకి వచ్చాక టీడీపీ నేతలంతా జైలుకు వెళ్లాల్సి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు. మిథున్ రెడ్డి అరెస్ట్ బాధకరమని.. లిక్కర్ కేసుతో ఆయనకు ఏం సంబంధమని ప్రశ్నించారు. సామాన్యుడి నుంచి ఎంపీగా ఎదిగిన నందిగాం సురేశ్ మీద కూడా అక్రమ కేసులు పెట్టి వేధించడం ఘోరమన్నారు. అధికారంలోకి వచ్చాక అసలుకు వడ్డీ కలిపి చూపిస్తామన్నారు.

# మన్నార్ అండాళ్ రంగనాయక స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న రాజేష్



**ఘట్కేసర్ జూలై 29 (నమస్తే హైదరాబాద్)** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని ఏదులాబాద్ గ్రామంలో మన్నార్ అండల్ రంగనాయక బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ రాజేష్. రాజేష్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల్లో ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసిన మున్సిపల్ వివిధ శాఖలోని సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో మేనేజర్ వేణుగోపాల్, వార్డ్ ఆఫీసర్లు, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్, బిల్ కలెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్మిషన్ లేకుండా ఇసుక తరలిస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటాం ఎస్సై సృజన్ కుమార్



**దేవరుప్పుల( నమస్తే హైదరాబాద్):** దేవరుప్పుల మండలం దాదాసాహెబ్ కాలనీలో ఇసుక పర్మిషన్ లేకుండా దొంగ సాటుగా ఇసుక తరలిస్తున్న ఎస్.కె కరీం. ఎస్.కె సాల నుండి రెండు ట్రాక్టర్లను మంగళవారం పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసిన ఎస్సై సృజన్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇసుక పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఎస్సై సృజన్ కుమార్ మండలంలో ఇష్ట రాజ్యాంగ ఇసుక తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. కానిస్టేబుల్ సదయ్య, తదితరులు. పాల్గొన్నారు

# 600 మీటర్ల పరుగుపందెంలో సెలెక్ట్ అయిన గంగారపు ప్రభుదవ్



**ధర్మసాగర్ జూలై 29 (నమస్తే హైదరాబాద్) :** హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన డిస్టిక్ట్ అథ్లెటిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో డిస్టిక్ట్ మీటులో హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రానికి చెందిన గంగారపు ప్రభుదేవ్ (క్లాస్ 10 వ తరగతి ) %ా/ా% శ్రీనివాస్ సెయింట్ గాబ్రియేల్ స్కూల్ ఫాతిమా నగర్ తరపున సెలెక్ట్ అయినాడు, రన్నింగ్ ఈవెంట్ 600 మీటర్స్ పరుగు పందెంలో, మరియు రన్నింగ్ ఈవెంట్ 60 మీటర్స్ పరుగు పందెం లో ఫస్ట్ వచ్చినాడు కోదిరిపాక సారంగపాణి (%ఎ.ఇ.ూ.ూ%) జనరల్ సెక్రెటరీ హనుమకొండ డిస్టిక్ట్ అథ్లెటిక్ చేతుల మీదుగా బహుమతులు తీసుకోవడం జరిగినది ఆగస్టు నెల 3%ఢ%4 తేదీలలో నిర్వహించబోయే స్టేట్ రన్నింగ్ మీటులో పాల్గొననున్నాడు.

# సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ ఎంపిక

**మేడిపల్లి (నమస్తే హైదరాబాద్) :**మేడిపల్లి మండలం పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో గల బంజారా ప్రజల సంఘం అయినా సేవాలాల్ బంజార వెల్పర్ అసోసియేషన్ రిజిస్టార్ 839/2019 యొక్కనూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులు భూక్య పూలని (ప్రవీణ్), నాయక్ జనరల్ సెక్రటరీ ముడావత్ సంజీవ్ చౌహన్, ఉపాధ్యక్షులు: గుగులోత్ శ్రీను,లకావత్ కిరణ్ నాయక్, జాయింట్ సెక్రటరీలు: దారావత్ సోమ్లా నాయక్, గుగులోత్ ఉపేందర్, ఆర్గనైజర్ సెక్రెటరీ : బానోత్ భీకోజీ,డి. హర్ల నాయక్, ట్రెజరి :అజ్మీరా లింగ నాయక్ ఎన్నుకోబడినారు అని మేడిపల్లి అన్ని కాలానిల బంజార సమాజానికి తెలియజేయునది ఇది కొత్త బాడి రెండు సంవత్సరాలు కొనసాగుతుంది.

# కూల్చిన ఆలయాన్ని పునర్ నిర్మించడమే లక్ష్యం



**నమస్తే హైదరాబాద్ (కూకట్పల్లి):** బంజార హిల్స్ రోడ్ నెంబర్-12 ఎమ్మెల్యే కాలనీలోని పెద్దమ్మ ఆలయాన్ని ఇటీవల రెవెన్యూ అధికారులు కూల్చివేసిన సంగతి తెలిసిందే, వరుసగా ఈ ఆలయానికి గడిచిన మూడు రోజుల నుంచి వివిధ హిందూ సంఘాలు హాజరై ఆలయ నిర్మాణానికి కదలి రావాలని పిలుపునిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జ్ నేమూరి శంకర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కావ్య, హైదరాబాద్ నగర అధ్యక్షులు రాజలింగం, కరీంనగర్ జిల్లా ఇన్చార్జ్ సాగర్, జనసేన పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ లతో కలిసి సోమవారం కూల్చివేసిన ఆలయాన్ని సందర్శించి అనంతరం మీడియాతో మాట్లాడారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం అంటూ ప్రతి ఒక్కరూ మాట్లాడుకుంటారని అన్నారు. కానీ 30-40 సంవత్సరాల పైచిలుకు పూజలు అందుకుంటున్న ఓ ఆలయాన్ని పూర్తిగా కూల్చివేయడంతోపాటు విగ్రహాన్ని మాయం చేయడం ఎంతవరకు సమంజసం అన్నారు. తమ పార్టీ సిద్ధాంతాలపై కట్టుబడి నాయకుని ఆదేశాల మేరకు శాంతియుతంగా ఆలయాన్ని సందర్శించి వెళ్లడానికి తాము వచ్చామని తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉందని న్యాయపరమైన పోరాటంలో తాము ముందుకు సాగుతామని ఆలయ నిర్మాణానికి తమ వంతు సహకారం ఉంటుందని త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలవనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు సురేష్ రెడ్డి, వేముల మహేష్ , ఎన్. నాగేంద్ర ,గడ్డం వీర ,పులగం సుబ్బు, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని అడ్డుకుంటే ఊరుకునేది లేదు : ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**ఉప్పల్, జూలై 29( నమస్తే హైదరాబాద్ ):** రామంతపూర్ భగయత్ వెంకట సాయి నగర్ కాలనీ బీరప్ప దేవాలయం వెనకాల లైన్ లో మంజూరైన బాక్స్ కల్వర్ట్ ను అధికారులను తప్పుదోవ పట్టించి మంజూరైన బాక్స్ కల్వర్టు ను వెయ్యకుండా అడ్డుకుంటున్నారని మంగళవారం వెంకట సాయి నగర్ కాలనీవాసులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎవరు అభివృద్ధిని అడ్డుకుంటే వారిపైనా న్యాయ పరమైన చర్యలు చేపడతామని అన్నారు . ఇప్పటికే రామంతపూర్ భగయత్ కాలనీలకు కోటి రూపాయలు మంజూరు చేయించి డ్రైనేజీ లైన్లు పూర్తి చేయించామని మంజూరైన బాక్స్ కల్వర్టు పనులకు త్వరలో శంకుస్థాపన చేసి పనులను పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు గంధం నాగేశ్వరరావు , సర్వ సత్తయ్య యాదవ్, గోపాల్,ఆర్ .గోవింద్, ఏ. విజయేందర్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్ గౌడ్, అశోక్, నవీన్, కీర్తి ,చారి, సయ్యద్, చారి తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన సర్వీస్ చార్జీలను తగ్గించాలని ట్రాన్స్ పోర్టు కమిషనర్ ను కలిసిన తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

### ఏపీ, తమిళనాడు, కేరళ రాష్ట్రాల మధ్య పరస్పర ఒప్పందం కుదుర్చుకోవాలని కమిషనర్ కు విజ్ఞప్తి చేసిన ప్రతినిధులు






**హైదరాబాద్, జూలై 29 ( నమస్తే హైదరాబాద్ ):** తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్ అసోసియేషన్ ప్రతినిధులు మంగళవారం రాష్ట్ర ట్రాన్స్పోర్ట్ కమిషనర్ సురేంద్రమోహన్ ను మంగళవారం కలిసి పెంచిన సర్వీస్ చార్జీల పైన స్పందించాలని తగ్గాలని కోరడం జరిగింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ తదితర రాష్ట్రాల మధ్య పరస్పర ఒప్పందం చేసుకోవాలని కమిషనర్ ను కోరారు. స్పందించిన కమిషనర్ సురేంద్రమోహన్ ట్రాన్స్పోర్ట్ మినిస్టర్ పొన్నం ప్రభాకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని అసోసియేషన్ ప్రతినిధులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూర్స్ అండ్ ట్రావెల్స్ బస్సు ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కే గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఇల్లిటం నరసింహారెడ్డి, ఉపాధ్యక్షులు పి మల్లేశం, సంయుక్త కార్యదర్శి కే. సోమయ్య, ఎస్. వెంకటేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు ఏ బాల్ రెడ్డి, జి అనిల్ కుమార్, వి శోభన్, ఎండి షరీఫ్, హెచ్ రమణారెడ్డి, ఎం సంతోష్ రెడ్డి, కోశాధికారి ఎం కొండల్ రెడ్డి, కే హరీష్, గౌరవ అధ్యక్షులు ఏ. ఆనంద్, జి భీష్మాచారి, బి యాదయ్య లతోపాటు అన్ని శాఖలకు సంబంధించిన ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రి కొల్లు రవీంద్ర సుడిగాలి పర్యటన



**( నమస్తే హైదరాబాద్):**రాష్ట్రంలో 16 వేల కోట్ల రూపాయల ఆర్థిక లోటు ఉన్నప్పటికీ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకుని వెళుతున్నదని రాష్ట్ర గనులు, భూగర్భ ఎక్సైజ్ శాఖ మాత్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. కావలి నియోజకవర్గం లో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. తుమ్మలపెంట పంచాయతీ లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. అనంతరం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. ఇంటింటికి తిరుగుతూ కరపత్రాలు అందజేశారు. ప్రభుత్వ పథకాలను వివరించి, ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తుమ్మపెంట లోని పట్టపుపాలెం వద్ద 42.6 రూపాయల వ్యయంతో అంతర్గత సిసి రోడ్లకు శంకుస్థాపన, తుమ్మలపెంట పల్లిపాలెం వద్ద 44 లక్షల రూపాయల వ్యయంతో జల జీవన్ మిషన్ కింద త్రాగునీటి వసతికి మరియు 27.4 లక్షల ఎంతో సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన అదేవిధంగా ఓట్టూరు వద్ద 25 లక్షలు వేయంతో సిసి రోడ్లు నిర్మాణం 55 లక్షలు వ్యయంతో రక్షిత మంచినీటి పథకం శంకుస్థాపనలు శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర స్థానిక శాసనసభ్యులు దగు మాటి వెంకట కృష్ణారెడ్డి లతో కలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన పలు హామీలలో 95 శాతం పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఏర్పడగానే పింఛన్లను పెంచి అరియర్స్ తో పాటు కలిపి ఒకేసారి పింఛనుదారులకు చెల్లించడం జరిగిందన్నారు. నేడు రాష్ట్రంలో 64 లక్షల మంది పింఛన్దారులు ఉన్నారన్నారు. నెలకు 4000 రూపాయలు పింఛను ఇచ్చే రాష్ట్రం ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని తెలిపారు. తల్లికి వందనం కింద కుటుంబంలోని చదువుతున్న పిల్లలందరికీ ఇంటర్మీడియట్ వరకు 13 వేల రూపాయలు వంతున చెల్లించడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలోని ఆడబిడ్డలకు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. రైతులను ఆదుకునే విధంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమం కింద సంవత్సరానికి 20,000 వంతున మూడు విడతలుగా చెల్లించడం జరుగుతున్నది అన్నారు. ఇచ్చిన హామీలలో భాగంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. మత్స్యకారులను ఆదుకునే విధంగా వేట నిషేధం సమయంలో సంవత్సరానికి 20 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది అని వివరించారు. శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర మాట్లాడుతూ మత్స్యకారుల సమస్యలు తెలిసిన వ్యక్తి మంత్రి కొల్లు రవీంద్రా అని కొనియాడారు. తమ ప్రభుత్వ హయాంలో మోడల్ స్కూల్ ఏర్పాటు చేయడంతో పాటు అత్యధిక నిధులతో సిసి రోడ్లు కూడా ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అవసరం మేర అంగన్వాడి కేంద్రాలు తీసుకు రావడం జరిగిందన్నారు. గ్రామీణ సమస్యలు తెలుసుకునేందుకే ఈరోజు మంత్రితోపాటు ఇక్కడికి (తుమ్మలపెంట) రావడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం కాపుల అభ్యున్నతికి మత్స్యకారుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు.

# జహీరాబాద్ పార్లమెంటు పరిధిలో జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటుకు కాంగ్రెస్ అధిష్టానం కసరత్తు



**నమస్తే హైదరాబాద్(కూకట్ పల్లి):** జహీరాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి మెదక్ జిల్లాలకు సంబంధించి గ్రామ మండల జిల్లా స్థాయి కమిటీలో ఏర్పాటుకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కసరత్తు పూర్తి చేసింది. పార్టీ నామినేటెడ్ పోస్టులు వివిధ కార్పొరేషన్ చైర్మన్ లతో కూడిన జాబితాను జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్ సిద్ధం చేశారు. మంగళవారం గాంధీభవన్లో ఎ.సి.సి పరిశీలకురాలు రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పి.సి.సి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నంప్రభాకర్ గౌడ్ ల సమక్షంలో జరిగిన సమావేశంలో బండి రమేష్ ఈ జాబితాను వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గుప్తా, ధారాసింగ్ తదితరులు పాల్గొన్నారు.

# నాచారం డివిజన్ అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి

### - ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి జోనల్ కమిషనర్ ను కలిసిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



**ఉప్పల్, జూలై 29 ( నమస్తే హైదరాబాద్):** నాచారం డివిజన్ లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరుతూ మంగళవారం ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి నాచారం కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్ వినతి పత్రం అందజేశారు. నాచారం డివిజన్లోని పలు అభివృద్ధి పనులకు నిధులు మంజూరు విషయమై చర్చించడం జరిగింది. నూతన వార్డు కార్యాలయానికి లిఫ్ట్ ఏర్పాటు, హిందూ స్మశాన వాటికను వైకుంఠధామముగా తీర్చిదిద్దుట, రైతు బజార్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ నిర్మాణం, వి. ఎస్. టి. కాలనీకి మంజూరైన 20 లక్షల రూపాయల సిమెంటు రోడ్డు పనులు తిరిగి రీవాల్యుయేషన్ చేయాలని, బాబా నగర్ లోని రెడ్డి స్మశాన వాటికలో అభివృద్ధి పనుల విషయమై,పటేల్ కుంట చెరువు సుందరీ కరణ మరియు అభివృద్ధి కొరకు నిధులు మంజూరు చేయవలసిందిగా కోరడం జరిగింది. అభివృద్ధి పనులకు జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.

# నాగుల పంచమి పర్వదినం.. ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు



**ఉప్పల్, జూలై 29 ( నమస్తే హైదరాబాద్):** నాగుల పంచమి పర్వదినాన్ని పురస్కరించుకొని మంగళవారం రామంతపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరసిద్ధి వినాయకుడు, శివలింగం, సుబ్రమణ్య స్వామి జంట నాగులకు పురోహితుడు నవీన్ ఆచార్య ఆధ్వర్యంలో అభిషేకం, అర్చనలు నిర్వహించబడ్డాయి.ఈ పూజా కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని నాగ దేవతల ఆశీస్సులు పొందారు.

# విద్యార్థులకు అభినందాలు




**నమస్తే హైదరాబాద్ :**రాష్ట్రస్థాయి బాస్కెట్బాల్ పోటీలకు కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు ) విద్యార్థులు ముగ్గురు ఎంపికైనారు.టి ఆర్ ఆర్ గవర్నమెంట్ కాలేజీలో జరిగిన సెలక్షన్స్ లో పాఠశాలకు సంబంధించిన పి శ్రీనాథ్, చరణ్, డి విష్ణు ఎంపికైనారు ఆగస్టు 14 నుండి 16 వరకు పిఠాపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలలో వీళ్ళు పాల్గొంటారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు పాఠశాల హెచ్ఎం. నరసింహమూర్తి , ఫస్ట్ అసిస్టెంట్ ఎం రమణయ్య స్టాఫ్ సెక్రటరీ సిహెచ్ వెంకటేశ్వర్లు పీడీలు యు సుబ్రహ్మణ్యం , ఎం నరసింహ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు బోధ నేతర సిబ్బంది అందరూ విద్యార్థులకు శుభాకాంక్షలను తెలియజేశారు

# ఉమ్మడి ప్రకాశం జిల్లా ఉత్తమ క్రీడాకారులకు పుట్టినిల్లు

## - ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు



**నమస్తే హైదరాబాద్ :** ఉమ్మడి ప్రకాశం జిల్లా అన్ని రకాల క్రీడల్లో ఉత్తమ క్రీడాకారులకు పుట్టినిల్లు వంటిదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల. జనార్ధన్ రావు అన్నారు. మంగళవారం ఉదయం క్యాంపు కార్యాలయం వద్ద పెన్ కాక్ సిలాట్ ఆటలో విజేతలై, ఆయనను కలిసిన క్రీడాకారులను ఉద్దేశించి కాసేపు మాట్లాడారు. నిద్ర లేచి నప్పటి నుంచి మరలా నిద్ర పోయేంత వరకూ ప్రతి ఒక్కరూ వారివారి పనుల్లో ఎంతో బిజీగా ఉంటున్నారని, అయినప్పటికీ ప్రతి ఒక్కరికీ శారీరక వ్యాయామం ఎంతో అవసరం అన్నారు. వయస్సుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ శారీరక వ్యాయామాన్ని చేపట్టాలని, అందులో భాగంగా యోగా, వాకింగ్ తోపాటు ప్రతి రోజు వారికి కొంత సమయం పాటు ఇష్టమైన ఆటలో పాల్గొనడం ద్వారా మానసిక ఉల్లాసం పెరుగుతుందని అన్నారు. ఈ నెల 19,20వ తేదీలలో తమిళనాడు రాష్ట్రం లోని తిరుచురాపల్లి నగరం నందు ఉన్న కొంగునాడు ఇంజనీరింగ్ కళాశాలలో జరిగిన 6వ సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ పోటీలు - 2025 నందు పాల్గొని విజేతలైన క్రీడాకారులు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్,ఆంధ్ర కేసరి యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యూకేషన్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే దామచర్లను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ పోటీలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం తరుపున 110 మంది క్రీడాకారులు పాల్గొనగా, ఒంగోలుకు చెందిన క్రీడాకారులు ఓవరాల్ ఛాంపియన్ షిప్ నందు రెండో స్థానాన్ని సాధించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జనార్ధన్ రావును కలిసిన క్రీడాకారులలో బంగారు పతకాల విజేతలు వి. ముని శేఖర్ రెడ్డి, డి. శశిందర్ రెడ్డి, సయ్యద్ ఖాదర్ హుస్సేన్, కే. హేమంత్ రెడ్డి,కే. ప్రేమ్ కుమార్, పి. తరుణ్ కుమార్, డి. లీలావతి లతో పాటు సిల్వర్ పతక విజేతలు డి. కళావతి, కే. సాయిరామ్, డి. నాగేంద్ర బాబు తదితరులు ఉన్నారు. క్రీడాకారులను ఎమ్మెల్యే జనార్ధన్ రావు అభినందించిన కార్యక్రమంలో ఏ.పి.పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ డైరెక్టర్ డాక్టర్ ఐ. దేవీ వర ప్రసాద్, టిడిపి సీనియర్ నాయకులు పోతంశెట్టి దుర్గ, 44వ డివిజన్ టీడీపీ అధ్యక్షులు వై. రామ కృష్ణ మూర్తి, ఏ.పి. పోలీస్ విభాగం పెన్ కాక్ సిలాట్ విభాగం హెడ్ కోచ్, సౌత్ జోన్ పెన్ కాక్ సిలాట్ ప్రధాన కార్యదర్శి పి. మనోజ్ సాయి, ప్రకాశం జిల్లా పెన్ కాక్ సిలాట్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ అడపాల. వెంకటేశ్వర్లు,44వ డివిజన్ టీడీపీ కార్యదర్శి డి. నారాయణ,73వ బూత్ కన్వీనర్ ఎస్. శ్రీనివాస్, 79వ బూత్ కన్వీనర్ వి. చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ కార్యక్రమం

## ..ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**నమస్తే హైదరాబాద్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ముఖ్యమంత్రి సహాయ నిధి 1,09,032/- రూపాయల గల 2 చెక్కులను లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స చేయించుకుని ఆర్థిక స్తోమత లేని నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగపడుతుందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టాల్లో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వంలో పేదల ఆరోగ్యం విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ ఎంత పెద్ద మొత్తంలో నైనా ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని తెలియజేశారు.

బాధితులు వివరములు నగర వీరనారాయణ, పెంట్రాల గ్రామం, లింగసముద్రం మండలం 59032/- రూపాయలు, పులి శ్యామల కొత్తపేట గ్రామం, గుడ్లూరు మండలం 50000/- రూపాయలను అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మాకు ఆరోగ్య విషయంలో ఇంత పెద్ద మొత్తంలో నిధులు విడుదల చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావుకు ప్రత్యేకంగా ధన్యవాదాలను తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కిలారి కొండయ్య జాజుల కొండయ్య పాల్గొన్నారు.

# మార్కాపురంలో ఈ నెల 31న కమలా షాపింగ్ మాల్ ప్రారంభం

## ప్రారంభోత్సవానికి హాజరు అవుతున్న సినీనటి పాయల్..




**నమస్తే హైదరాబాద్ :** పశ్చిమ ప్రకాశం జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణం త్వరలోనే నూతనంగా జిల్లా కాబోతుంది. అంతే కాకుండా మారిన కాలానికి అనుగుణంగా వినియోగ దారుల అభిరుచులకు అనుగుణంగా,వెనుక బడిన ప్రాంతమైన మార్కాపురం ఏరియాను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎస్వికేపి డిగ్రీ కళాశాల రోడ్డు నందు నూతనంగా కమలా షాపింగ్ మాల్ ను ఈ నెల 31వ తేదీన మార్కాపురం పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, కీర్తిశేషులు పెనుగొండ సాంబా రావు (పి.ఎస్.ఆర్) కుటుంబ సభ్యుల ఆధ్వర్యం లో ఏర్పాటు చేస్తున్నారు. ఈ కమలా షాపింగ్ మాల్ 31వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు ప్రముఖ సినీ నటి, అందాలతార పాయల్ రాజ్ పుత్ చే ప్రారంభించనున్నట్లు పెనుగొండ సాంబారావు కుమారుడు పెనుగొండ కేశవ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కేశవరావు మాట్లాడుతూ గత 75 సంవత్సరాలుగా పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రాంత ప్రజలతో వ్యాపార పరంగా, విద్యా సంస్థల పరంగా, అధ్యాత్మికంగా ఎంతగానో ఆత్మీయ అనుబంధం కలిగి నమ్మికకు, నాణ్యతకు,సరసమైన ధరలకు మారుపేరుగా నిలిచి ప్రజల ఆధరాభిమానములు చూరగొన్న పెనుగొండ కుటుంబం నుంచి మీ ముందుకు నూతనంగా వస్తున్న మరొక ఆణిముత్యం త్వరలో ప్రారంభం కానున్న కమలా షాపింగ్ మాల్ అని ఆయన వెల్లడించారు. నూతనంగా ప్రారంబించ బోయే కమలా షాపింగ్ మాల్ నందు ఉమెన్స్ వేర్, మెన్స్ వేర్, కిడ్స్ వేర్, శారీస్ అన్ని వర్గాలకు, అన్ని వయస్సుల వారికి అతి తక్కువ ధరల లోనే రకాల వస్త్రాలను అందించెందుకు ఈ షాపింగ్ మాల్ ఏర్పాటు చేయబడింది. ఎక్కడో జిల్లా కేంద్రంలోనో, మహానగరాల లోనో ఏర్పాటు చేస్తున్నటు వంటి ఈ తరహా షాపింగ్ మాల్ ను వెనుక బడిన ప్రాంతమైన మార్కాపురం నందు ఏర్పాటు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకూ ఈ ప్రాంత ప్రజలు, వస్త్ర ప్రియులు వివాహాది శుభ కార్యాలకు, ఫంక్షన్లకు అధిక మొత్తంలో పలు రకాలైన వస్త్రాలను కొనుగోలు చేసెందుకు గుంటూరు, కర్నూలు ప్రాంతాలకు ప్రత్యేక వాహనాలలో తరలి వెళ్ళేవారు.ఇక ఆ అవసరం లేకుండానే పెనుగొండ కుటుంబం ఆధ్వర్యంలో ఈ కమలా షాపింగ్ మాల్ ఏర్పాటు ఆనంద దాయకమని మార్కాపురం పట్టణానికి చెందిన పలువురు వస్త్ర ప్రియులు విలేకర్లకు తెలిపారు. నూతనంగా ప్రారంభిస్తున్న ఈ ఫ్యామిలీ షాపింగ్ మాల్ పూర్తిగా ఫ్యామిలీ మాల్ మాత్రమే కాకుండా ప్రతి కుటుంబంలో అన్ని వయస్సుల వారికి అవసర మైన ఐటమ్స్, అన్ని రకాల వస్త్రాలను తక్కువ ధరల నుంచి నాన్యమైన వస్త్రాలను ఒక చోట ఉండటమే ఈ షాపింగ్ మాల్ ప్రత్యేకతగా తెలుస్తుంది. ఎన్నో ఏళ్లుగా తమ కుటుంబ సభ్యుల వ్యాపారాలను, విద్యా, ఆధ్యాత్మిక కార్యక్రమాలను ఆదరించి ఆశీర్వదిస్తున్న మార్కాపురం ప్రాంత కస్టమర్ దేవుళ్లు కీర్తిశేషులు పెనుగొండ సాంబారావు,పెనుగొండ కేశవ రావు,పెనుగొండ పవన్ కుమార్ తదితరుల కుటుంబ ఆత్మీయ శ్రేయోభిలాషులు,ఆత్మీయ బందువులు కమలా షాపింగ్ మాల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఈ సమాచారాన్ని తమ ఆహ్వానంగా భావించి పశ్చిమ ప్రకాశం ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యక్రమ నిర్వాహకులు పెనుగొండ కేశవ రావు, పెనుగొండ పవన్ కుమార్ తదితరులు మంగళవారం విజ్ఞప్తి చేశారు.

# చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలి

## ఎమ్మార్పీఎస్ సూర్యపేట జిల్లా ఇంచార్జ్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ

**క్రైమ్ కౌంటర్ న్యూస్ నేరేడుచర్ల మండల రిపోర్టర్ పాశం లూకాస్ జులై 29** చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేయాలని, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండల కేంద్రంలోని చేయూత పెన్షన్ దారుల మండల సమావేశం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ఆగస్టు 1న హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహ గార్డెన్స్ అండ్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించే చేయూత పెన్షన్ దారుల జిల్లా సన్నాక సమావేశాన్ని విజయవంతం చేయాలని ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని కనుక నియోజకవర్గంలోని చేయూత పెన్షన్ దారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల జిల్లా ఇన్చార్జి బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి గద్దం ఖాసిం, జిల్లా అధ్యక్షులు చింత సతీష్, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు అధికార ప్రతినిధి పాల్వాయి ఉదయ్, ఉపాధ్యక్షులు ఇంజమూరి పున్నయ్య, వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల ఇంచార్జ్ గజ గంటి రాము, వికలాంగుల హక్కుల పోరాట సమితి నియోజకవర్గ నాయకులు ఇంద్రాల పిచ్చయ్య, కాలం శ్రీనివాసరావు, బంటు పుల్లయ్య, మహిళా నాయకురాలు వల్లెపు రూపారాణి, వీర నాగలక్ష్మి, ప్రశాంతి, గోపి, రాజు, ప్రదీప్, లక్ష్మీనారాయణ, పల్లె పంగు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# కాల్వబడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి కి అభిషేకాలు ఆకు పూజలు

**నమస్తే హైదరాబాద్ :** చిలుకూరు కాల్వొడ్డు శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని , ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేస్తూ మొక్కుబడి తో స్వామి వారి కి ప్రత్యేక ఆకు పూజలు, ప్రత్యేక అభిషేకం పూజలు నిర్వహించారు. కోదాడ వాస్తవ్యులు శ్రీ దండాల నాగిరెడ్డి రాజ్యలక్ష్మి దంపతులు , వారి కుమారుడు కుమారుడు శ్రీనివాస రెడ్డి పద్మ దంపతులు , రామిని అనిల్ రెడ్డి మౌనిక, దంపతులు కుమారుడు సుచిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి దివ్య దర్శనం చేసుకుని, ప్రత్యేక పూజలు, 11 సార్లు శ్రీ హనుమాన్ చాలీసా పారాయణం చేసినారు. ఇట్టి హనుమాన్ చాలీసా పారాయణం శ్రీ రామ భక్త బృందం గీత, లక్ష్మీ వారి బృందం వారిచే హనుమాన్ చాలీసా పఠించినారు. అన్నదాతలు వారి ఆధ్వర్యంలో శ్రీ హనుమాన్ చాలీసా చేయించారు. స్వామి వారి కి ప్రత్యేకంగా ఆకు పూజలు నిర్వహించారు. తదనంతరం మధ్యాహ్నం భక్తులు కు కోదాడ వాస్తవ్యులు శ్రీ నివాస్ రెడ్డి పద్మ దంపతులు వారి మనవడు సుచిత్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్వామి వారి కి అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు.దేవాలయం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో అన్నదానం ప్రసాదం కార్యక్రమం లో ఆలయం కమిటీ ఛైర్మన్ శ్రీ కొడారు వెంకటేశ్వర్లు, కమిటీ సభ్యులు బొబ్బా.సమ్మిరెడ్డి, కట్టెకోల చంద్రయ్య, వీరభద్రం, శ్రీనివాస్ రావు, గోపయ్య, పాల్గొన్నారు. రోజా భవాని, మంగమ్మ,పద్మ, లావణ్య, వారి స్వహస్తాలతో అన్నప్రసాదాన్ని సిద్ధం చేసి అందజేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు.ఇట్టి కార్యక్రమం లో చిలుకూరు గ్రామస్థులు, కోదాడ, హుజూర్ నగర్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఆలయం సంప్రదాయం ప్రకారం అర్చకులు రజనీ కాంత్ ఆచార్య, సహాయ అర్చకులు శ్రీరామ్ ఆచార్య , స్వామి వారి ఆశీస్సులు తో మెమెంటో తో సత్కరించి అందజేశారు.

# అమరావతి క్వాంటం వ్యాలీకి సింగపూర్ కంపెనీల పెట్టుబడులు.. సీఎం చంద్రబాబు

సింగపూర్, జూలై 29: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డేటా సెంటర్ల ఏర్పాటుకు అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రత్యేకించి విశాఖలో దీనికి అవసరమైన ఎకో సిస్టం ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. సింగపూర్‌లో మూడోరోజు పర్యటిస్తున్న సీఎం ఆ దేశ పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులతో రౌండ్ టేబుల్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు సింగపూర్‌లోని ప్రముఖ కంపెనీల సీఈఓలు, ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 41 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు హాజరై తమ అభిప్రాయాలను తెలియచేశారు. డేటా సెంటర్లు, ఐటీ కంపెనీల ఏర్పాటుకు విశాఖ అత్యుత్తమ ప్రదేశమని ముఖ్యమంత్రి తెలిపారు. త్వరలోనే గూగుల్ డేటా సెంటర్ విశాఖలో ఏర్పాటు కానుందని ముఖ్యమంత్రి సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు తెలియచేశారు.అలాగే టీసీఎస్, కాగ్నిజెంట్ సహా వివిధ ఐటీ దిగ్గజ సంస్థలు విశాఖలో తమ సంస్థలను ఏర్పాటు చేస్తున్నాయని వివరించారు. అలాగే దేశంలోనే తొలి క్వాంటం వ్యాలీ అమరావతిలో ఏర్పాటు చేస్తున్నామని.. 2026 జనవరి నాటికి ప్రారంభమయ్యే క్వాంటం వ్యాలీ ఎకో సిస్టంలో సింగపూర్ కంపెనీలు పెట్టుబడులు పెట్టేందుకు అవకాశముందని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టు ప్రయోజనాలను సింగపూర్ కంపెనీలు పొందటంతో పాటు పరిశోధనలకూ ఆస్కారం ఉందని సీఎం చంద్రబాబు సింగపూర్ పారిశ్రామిక వేత్తలకు వివరించారు. ప్రస్తుతం రాష్ట్రంలో పరిశ్రమలు, పెట్టుబడులకు అనుకూలంగా 20కి పైగా పాలసీలను అమలు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. పారిశ్రామిక అనుకూల విధానాలతో పాటు పెట్టుబడులకు ఉన్న అవకాశాలను రౌండ్ టేబుల్ వేదికగా సీఎం చంద్రబాబు సింగపూర్ పారిశ్రామిక వేత్తలు, వివిధ సంస్థల ప్రతినిధులకు వివరించారు. ఈ రౌండ్ టేబుల్ కాన్ఫరెన్సుకు మంత్రులు నారా లోకేష్, టీజీ భరత్, పి.నారాయణ, ఏపీ ఉన్నతాధికారులు హాజరయ్యారు.






# రైతులు పథకాన్ని ఉపయోగించుకోవాలి..
# జూనియర్ పశువైద్య కారిణి ఉప్పరోజు అనుపమ




**నమస్తే హైదరాబాద్ :**మద్దిపాడు మండలం కొలచనకోట గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమానికి బొప్పరాజు అనుపమ, జూనియర్ పశువైద్యాధికారిణి హాజరైనారు. సెక్స్ సోర్టెడ్ సెమెన్ గురించి వివరించారు. ఈ సెమెన్ చేయడం వల్ల ఆడదూడలు మాత్రమే పుడతాయని , ఈ స్ట్రాస్ ధర 500 రూపాయల నుంచి ఇప్పుడు 150 రూపాయలకి తగ్గిందని పశుపోషకులు అందరూ వినియోగించుకోవాలని సూచించారు. రైతులందరూ పశు భీమా పథకాన్ని వినియోగించుకోవాలని అందుకుగాను నాటు ఆవులకు లేదా గేదెలకు ప్రీమియం 149 రూపాయలు అవి ప్రమాదవశాత్తు మరణిస్తే 15వేల రూపాయలు నష్ట పరిహారం వస్తుంది ఈ ప్రీమియం మూడు సంవత్సరాలు వర్తిస్తుందన్నారు. బలగం గేదెలకు ఆవులకు 298 రూపాయలు చెల్లిస్తే నష్టపరిహారం 30 వేల రూపాయలు వస్తాయి ఇన్సూరెన్స్ మూడు సంవత్సరాలు వర్తిస్తుంది. ఈ నెలలో 986 గొర్రెలకు 50 మేకలకు నట్టల నివారణ మందులు త్రాగించాము, గ్రామంలోని 167 ఆవులకు ఎద్దులకు ముందస్తుగా ముద్ద చర్మవ్యాధి టీకాలు వేసాము. గొర్రెలకు నీలి నాలుక వ్యాధి రాకుండా 1031 వ్యాధినిరోధక టీకాలు వేశాము. ప్రస్తుతం ఫార్మర్ నీడ్స్ అసెస్మెంట్ బ్లాంకెట్ సర్వే నిర్వహిస్తున్నాము ఈ సర్వేకు రైతులందరూ సహకరించవలసినదిగా కోరారు.త్వరలో పశుగ్రాస విత్తనాలు సరఫరా చేస్తామని చెప్పారు.

# ప్రైవేటుపాఠశాలలకు దీటుగా పోకూరు డిపిప్ పాఠశాల



**నమస్తే హైదరాబాద్ :** ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలు కొన్ని ఇందులో భాగంగానే మండలంలోని పోకూరు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డిఫప్ లోనాణ్యమైన విద్యను అందిస్తున్నారు. గతంలో 5, 6 గురు విద్యార్థులు ఉండేవారు. ఇప్పుడు 16 మంది విద్యార్థులు దాకా ఉన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయా పథకాలలో అన్నిటిని అమలు చేస్తున్నారు. మెనూ ప్రకారము మధ్యాహ్నం భోజనం విద్యార్థులకు అమలు చేస్తున్నారు . కొండా రెడ్డిపాలెం పాఠశాలలోప్రధానోపాధ్యాయులు మన్నం మాధవరావు బదిలిలోభాగంగా ఇక్కడికి వచ్చారు. మధ్యాహ్నం భోజనాన్ని రుచి చూసిన తరువాతనే విద్యార్థులకు వడ్డిస్తున్నారు. ప్రతిరోజు విద్యార్థులకు బోధన తర్వాత ప్రతి విద్యార్థిని ఎలా చదువుతున్నారా అని నిశితముగా పరిశీలిస్తున్నారు.

# మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరం
## వ్యాలీ గ్రీన్ గార్మెంట్ పరిశ్రమ సందర్శనలో జిల్లా పరిశ్రమల కేంద్ర అధికారులు



**నమస్తే హైదరాబాద్ :** గుంతకల్లు నియోజవర్గం పామిడి మండలం గజరంపల్లి గ్రామం నందు ఉన్నటువంటి వ్యాలీ గ్రీన్ గార్మెంట్స్ పరిశ్రమ ను మంగళవారం జిల్లా పరిశ్రమల కేంద్ర శాఖ ఉన్నతాధికారులు పరిశీలించారు. పరిశ్రమ అభివృద్ధి, ఉపాధి అవకాశాల సద్వినియోగం, మహిళల శిక్షణ కార్యక్రమాలపై వారు సమగ్ర సమీక్ష నిర్వహించారు. అనంతరం మారుమూల పల్లెల గ్రామాలల మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం చాలా సంతోషకరంగా ఉందన్నారు. గుంతకల్ నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, వ్యాలీ గ్రీన్ గార్మెంట్ అధినేత పి.జె.ఆర్. సోషల్ సర్వీస్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పెరుమాళ్ళ జీవానంద రెడ్డి మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక అభివృద్ధి కి చేయూతనందించాలన్న



దృఢ సంకల్పంతో ఈ పరిశ్రమను ఏర్పాటు చేశామన్నారు . ప్రస్తుతం 1,000 మందికి ఉద్యోగాలు కల్పించామన్నారు. 4000 మంది మహిళలకు ఉచిత శిక్షణ ఇచ్చి ఒక్కొక్కరికి ఐదువేల రూపాయలు స్టైఫండ్ ఏర్పాటు చేశామన్నారు. పరిశ్రమలో వర్క్ చేసే హిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తూ, శిక్షణ ఇప్పిస్తున్న వారికి అందరికీ భోజన వసతులు కూడా ఏర్పాటు చేస్తామని అధికారులకు తెలిపారు. పశ్చిమ రాయలసీమ లాంటి వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమల ద్వారా నిరుద్యోగ సమస్యకు స్థిర పరిష్కారం లభిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పరిశీలనలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం సి. శ్రీనివాస్ యాదవ్, అసిస్టెంట్ డైరెక్టర్ కె. రాజశేఖర్ రెడ్డి, ఐపీవో భువనేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు. పరిశ్రమలోని మౌలిక సదుపాయాలు, శిక్షణా కేంద్రాల పనితీరును వారు పరిశీలించారు. స్థానిక మహిళలు పరిశ్రమలో పనిచేస్తూ తమ కు

# శ్యామీరపాలెం, కొండసముద్రం లో పొలంపిలుస్తోంది



**నమస్తే హైదరాబాద్ :**మండలం లోని శ్యామీరపాలెం , కొండసముద్రం రైతు సేవ కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ అధికారి కె విశేషారెడ్డి పొలంపిలుస్తోంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రైతులందరికీ ఖరీఫ్ లో పంటల యాజమాన్య పద్ధతులపై అవగాహనా కల్పించారు. అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులందరు తమ బ్యాంకు ఖాతాలకు ఆధార్ తో ఎన్ పీసీఐ మ్యాప్ చేయించుకోవాలని అన్నారు , మండలం లో 144 మంది రైతులు మ్యాప్ కాలేధని, ఆర్ ఎస్ కెలలో సంప్రదించాలని తెలియచేసారు. రైతులందరు తమ పంటలను ఈ క్రాప్ తప్పని సరిగా చేయించుకోవాలని కోరారు . కార్యక్రమంలో రైతుసేవ కేంద్ర సిబ్బంది సురేష్, రవి రైతులు పాల్గొన్నారు.

# జాతీయ విద్యా విధానం 2020 అమలుపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే నాగరాజు...

**పీఎం శ్రీ లో ఉత్తమ పాఠశాలగా హసన్పర్తి బాలికల పాఠశాల ఎన్నికవ్వడం చాలా సంతోషకరం...**

**పీఎం శ్రీ జాతీయ విద్యా విధానం- 2020 5వ వార్షికోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే నాగరాజు...**

**పాఠశాల ఆవరణలో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభించారు....**

**బాక్సింగ్ పోటీలో బ్రాండ్ మెడల్ సాధించిన విద్యార్థి వైష్ణవి ని శాలువాతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు....**





**నమస్తే హైదరాబాద్** భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జాతీయ విద్యా విధానం-2020 విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు బాటలు వేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు అన్నారు. పిఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల హసన్ పర్తి లో ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎన్నంశెట్టి సుమాదేవి అధ్యక్షతన జరిగిన జాతీయ విద్యా విధానం- 2020 5వ వార్షికోత్సవ సమావేశంలో శిలాఫలకాన్ని ఆవిష్కరించిన వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు....

అనంతరం ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ :-...

విద్యార్థుల సమగ్ర అభివృద్ధి, నైపుణ్యపరంగా మెరుగులు, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా విద్యను మలచడమే ఈ విద్యా విధానం ముఖ్య లక్షణం అని తాను దత్తత తీసుకున్న ఈ పాఠశాల పీఎం శ్రీ జిల్లా పరిషత్ బాలికల పాఠశాల హసన్ పర్తి జిల్లాలోనే అత్యుత్తమ పి యం శ్రీ పాఠశాలకు ఎంపిక కావడం తనకు చాలా గర్వకారణంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ ,అటల్ టింకరింగ్ ల్యాబ్ లను పరిశీలించారు. పాఠశాలలోని కంప్యూటర్ ల్యాబ్ కు ఫాల్ సీలింగ్, ఏసీల ఏర్పాటు మరియు పాఠశాల డయాస్ పైకప్పు ఏర్పాటు అతి త్వరలో చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు ఇన్ని సౌకర్యాలు ఉన్న ఈ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించాలని కోరారు....

గత పాలకుల నిర్లక్ష్యంతో విద్య వ్యవస్థ మొత్తం వెనుక పడిపోయింది అని నేడు మన ప్రజా ప్రభుత్వం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో విధ్యా వ్యవస్థను గాడిలో పెడుతూ ఎక్కడా లేని నూతన టెక్నాలజీ తో విద్యను అందించాలనే సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ప్రతి నియోజకవర్గానికి 200 కోట్ల రూపాయలతో మంజూరు చేసిన విషయం అందరికీ తెలిసిందే. విద్య పట్ల మక్కువతో స్పోర్ట్స్ స్కూల్ కూడా మంజూరు చేశారని ఈ ఆగస్టు 15వ తేదీన దాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు అన్నారు...అనంతరం అండర్ 14 బాక్సింగ్ పోటీలో బ్రాండ్ మెడల్ సాధించిన విద్యార్థి వైష్ణవి ని శాలువాతో సత్కరించి అభినందించిన ఎమ్మెల్యే నాగరాజు...

తదనంతరం పాఠశాల విద్యార్థి విద్యార్థినీలకు భోజనం తయారు చేసే విధానాన్ని పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని అందించాలని వారికి పలు సూచనలు అందించారు.....

ఈ కార్యక్రమంలో మండల ఎంఈఓ ఎ. శ్రీనివాసరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు ఎస్ రజిత, మండల సర్కిల్ ఇన్స్పెక్టర్ వి.చేరాలు, డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు కనపర్తి కిరణ్, ఆత్మకూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు తంగెళ్ళపెల్లి తిరుపతి, మాజీ జడ్పిటిసి వింజమూరి వెంకటేశ్వర్లు, పెద్దమ్మ నరసింహారాములు, వీసం సురేందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు....




# చిలుకూరు అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**నమస్తే హైదరాబాద** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గ చిలుకూరు మండల కేంద్రంలో ని పాత చిలుకూరులో గల అంగన్వాడి కేంద్రాన్ని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థుల హాజరు పరిశీలించారు. చిన్నారులకు మెనూ ప్రకారం భోజనం పౌష్టికాహారం అందించాలన్నారు. తధానంతరం పిల్లలతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానిక అధికారులు, అంగన్వాడి టీచర్, సిబ్బంది పాల్గొన్నారు .

**నమస్తే హైదరాబాద**నియోజకవర్గంలోని బోగోలు మండలం జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్ ను మంత్రి కొల్లు రవీంద్ర,స్థానిక ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర మత్స్యకారులు తో కలసి పరిశీలించారు.ముందుగా స్థానికంగా ఉన్న శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి 1,45 కోట్లతో జల్జీవన్ డ్రింకింగ్ వాటర్ స్కీంకు శంకుస్థాపన చేశారు.అనంతరం హార్బర్ల వసతులను పరిశీలించి మంత్రి మాట్లాడారు.గత టిడిపి ప్రభుత్వంలోని ఫిషింగ్ హార్బర్ కు శంకుస్థాపనచేయడం జరిగిందని తిరిగి టీడీపీ ప్రభుత్వంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అద్భుతంగా పనిచేస్తున్నారని ఇలాంటి నాయకుడు ప్రజలకు చాలా అవసరం అని తెలిపారు. అనంతరం కావలి నియోజకవర్గంలోని మత్స్యకారులతో ఆత్మీయ సమావేశం నిర్వహించి మత్యకారుల సమస్యలను తెలుసుకున్నారు. కూటమి ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధికి కృషి చేసింది అన్నారు. త్వరలోనే సబ్సిడీపై మత్స్యకారులకు వలలు, బోట్లు కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

# గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత



**నమస్తే హైదరాబాద్ :** సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం కోదాడ మండలం గుడిబండ గ్రామంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది.
మాజీ ఎంపీపీ కవితా రెడ్డి తమ స్థలాలను ఆక్రమించిందని గ్రామస్తులు ఆందోళనకు దిగారు.
కోర్టు స్టే ఆర్డర్ ను కూడా మాజీ ఎంపీపీ లెక్క చేయడం లేదని ఆరోపిస్తున్నారు.
ఆగ్రహంతో ఆందోళన కారులు కవిత ఇంటి గేటు తాళాలు పగలగొట్టారు.
ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివాదం సద్దుమణిగించే%శీ%దుకు యత్నించారు.
దాంతో ఆందోళనకారులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు.
తమ ఆక్రమించిన స్థలాలను ఇప్పించాలని డిమాండ్ చేస్తూ ఆందోళన ఉధృతం చేస్తున్నారు.
కాగా బీఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎంపీపీ కవిత షాడో ఎమ్మెల్యేగా వ్యవహరించారనే ఆరోపణలున్నాయి.
అప్పట్లో అధికారాన్ని అడ్డం పెట్టుకుని భూ కబ్జాలకు పాల్పడిందని కవితపై విమర్శలు వచ్చాయి.
తాజాగా కవిత వ్యవహారం గ్రామంలో ఉద్రిక్తతకు దారితీసింది.

# రఘు కి ఘన సన్మానం



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ విద్యుత్ నియంత్ర మండలి కమిషన్ సభ్యులు కే రఘు కి హైదరాబాదులోని విద్యుత్ భవన్ వారి కార్యాలయంలో సమాచార హక్కు పరిరక్షణ సమితి మరియు ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు ముదిరాజ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ కేశవులు మాట్లాడారు తెలంగాణ విద్యుత్ వినియోగదారులకునాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని రైతులకు, పరిశ్రమలకు, ఇతరత కార్యక్రమాలకు నిరంతరాయంగా ఆటంకాలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. విద్యుత్ మండల సభ్యుడిగా రఘును నియమించినందుకు తెలంగాణ ప్రభుత్వానికి బ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ సెక్రటరీ జనరల్ మరియు విశ్రాంత ఐఏఎస్ అధికారి డాక్టర్ పి ధర్మరాజు, సంస్థ అధికార ప్రతినిధి శివాజీ గౌడ్, మేకల శ్రీహరి, మెట్టు మధు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# పల్నాడు డిస్ట్రిక్ట్ పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ -బిషప్ జయ ప్రకాష్

**నమస్తే హైదరాబాద్ :**. సత్తనపల్లి నియోజకవర్గం. నూతన కమిటీ. ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్. బిషప్ జయప్రకాష్ గంజికుంట వారి ఆధ్వర్యంలో. జిల్లా గౌరవ సలహాదారులు రెవ. బత్తుల ఆంద్రూస్ ( సంఘ కాపరి ) బేతేలు విక్టరీ చర్చిలో. జిల్లా వైస్ ప్రెసిడెంట్. రెవ.ఎ. యెహోషువ.అండ్.జనరల్ సెక్రెటరీ.రెవ. జి.ప్రకాష్. వీరి నేతృత్యములో. జిల్లా ట్రెజరర్. రెవ. బిషప్. ఎ. సువర్ణ రాజు అండ్. జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్. %ఁ%.రాజుపాలెం మండల ప్రెసిడెంట్. రెవ. కె. మోజేస్ వీరి అధ్యక్షతలో. నూతన కమిటీ ఏర్పాటు ఘనముగా జరిగినది. ఈ కార్యక్రమంలో సేవకులకు. దేవుని వాక్యాన్ని దైవజనులు.బి. ఆంద్రూస్ ఆత్మాభిషేకముతో.బోధించారు. రెవ. గుర్రం విజయ్ కుమార్ రెవ. బిషప్ పేరం సుందరరా వు. రెవ. డా! ఆదూరి. మాణిక్యరావు. రెవ. కె. కిరణ్ కుమార్. జయరాజ్.రెవ. బి. పీటర్.గ్రీటింగ్స్ తెలియజేశారు. ఎన్నిక చేయబడిన కమిటీ. సత్తనపల్లి నియోజకవర్గ ప్రెసిడెంట్. రెవ. కోలా నెహెమ్యా. వైస్ ప్రెసిడెంట్. రెవ.( కొత్తూరు) ధనరాజు. టౌన్.ఆనర్ బుల్ ప్రెసిడెంట్. రెవ.( లూథరన్ చర్చి) స్వరూప్ కుమార్. టౌన్ ప్రెసిడెంట్. రెవ. బిషప్. కంతేటి రమేష్. వైస్ ప్రెసిడెంట్. రెవ. ( మరనాత చర్చి).బి.భాస్కర రావు. చీఫ్ అడ్వైజర్. రెవ. పౌలాస్. అడ్వైజర్. రెవ.బి. ఎమ్. పాల్. జనరల్ సెక్రటరీ.రెవ.వై. ప్రేమ సాగర్. జాయింట్ సెక్రెటరీ. సిహెచ్. యరోన్ పాల్. రూరల్ కమిటీ. ప్రెసిడెంట్. రెవ. ( బ్రిగబండ )ఎమ్. పాల్. వైస్ ప్రెసిడెంట్. రెవ.టి. దేవ సహాయం. కోఆర్డినేటర్. గోళ్ళ సంగీతరావు. యూత్ గాస్పల్ ప్రెసిడెంట్. వి. అహరోను. డైరెక్టర్. బి. సాల్మన్ రాజ్. ఏకగ్రీవంగా ఎన్నిక చేయబడ్డారు. మరియు. జిల్లాలోని. పి. డి. పి. యఫ్.నియోజకవర్గాల ప్రెసిడెంట్లు మండలాల ప్రెసిడెంట్లు. దైవజనులు విస్తృతంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో బిషప్ జయ ప్రకాష్ సేవకులను ఉద్దేశించి జిల్లాలోని సేవకులందరూ ఐక్యతగా పనిచేయాలి అందరిని కలుపుకోవాలని ఈ ఫెలోషిప్ ద్వారా పరిచర్య అభివృద్ధి చేసుకోవాలని ఎంతోమంది దైవజనులకు సహకారంగా ఉండాలని నిరంతరం నమ్మకంగా పనిచేయాలని కోరారు . మరియు.పెద్దలను గౌరవించి సన్మానించారు.

# నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానించాలి

## -ఒంగోలు ఎంపీమాగుంట శ్రీనివాసిలురెడ్డి

**నమస్తే హైదరాబాద్ :** ఢిల్లీలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ ని ఆయన కార్యాలయంలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి కలసి ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోన కొప్పోలు రోడ్డులోని నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును ఢిల్లీలోని సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవలసినదిగా లేఖద్వారా కోరారు. తమ నెక్స్ట్ జెన్ ఇంటర్నేషనల్ స్కూలును సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయడానికి కావలసిన అన్ని సదుపాయాలు ప్రకాశం జిల్లా మొత్తంలో తమ స్కూలుకే ఉన్నవని, తమ విద్యార్థుల ఉపయోగార్ధం రక్షణ శాఖ ఆద్వర్యంలోని సైనిక్ స్కూలు సొసైటీలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం క్రింద తమ స్కూలును 2026-27 సంవత్సరానికి సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయవలసినదిగా సదరు స్కూలు చైర్మన్, డా. కె. మురలీధర్ రెడ్డి కోరినదానిపై, మాగుంట శ్రీనివాసులు రెడ్డి రాజ్ నాథ్ సింగ్ ని కలసి సదరు స్కూలుకు అన్ని అర్హతలు ఉన్నవని తెలిపి, సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేసినయదల, ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్ధులకు నావీ ఆర్మీలో ఉద్యోగాలలో ప్రాధాన్యత ఉండునని, కనుక అనుసంధానం చేయవలసినదిగా లిఖిత పూర్వకంగా కోరారు.కేంద్ర మంత్రిసానుకూలంగా స్పందించి సదరు స్కూలును



సైనిక్ స్కూలు సొసైటీలో అనుసంధానం చేయుటకు చర్యలు తీసుకుంటానని మాగుంట శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.








**నమస్తే హైదరాబాద్ :** 100 సంవత్సరాల ప్రయాణంలో సిపిఐ ఎన్నో పోరాట విజయాలు సాధించి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నదని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య అన్నారు. సిపిఐ కందుకూరు నియోజకవర్గ నాలుగవ మహాసభ శుక్రవారం కందుకూరులో జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ అధికారం కోసం వెంపర్లాడకుండా ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహిస్తూ ప్రజల పక్షాన నిలబడేది కమ్యూనిస్టు పార్టీలేనని వెంకయ్య తెలిపారు. కమ్యూనిజానికి కాలం చెల్లిందని కారుకూతలు కూసే ఊహనా నాయకులు ప్రజలను వంచించటమే లక్ష్యంగా పెట్టుకున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన నిలబడి పోరాటాలు చేసే చరిత్ర ఒక్క సీపీఐ కి మాత్రమే ఉందని చెప్పారు. కులాలు మతాల మధ్య చిచ్చు పెడుతూ కొన్ని పార్టీలు దిగజారుడు రాజకీయం చేస్తున్నాయని అన్నారు. ముందెన్నడూ లేని విధంగా ప్రధానమంత్రి మోడీ దేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టివేశారని అన్నారు. 11 సంవత్సరాల పాలనలో 110 లక్షల కోట్ల అప్పు చేసిన అప్పుల వీరుడుగా గణతికెక్కారని ఆయన అన్నారు. కార్పొరేట్ సంస్థలకు ఆయన ఏజెంట్ గిరి చేస్తున్నారని అన్నారు. అతని కంటే ఘనుడు ఆచంట మల్లన్న అన్న రీతిలో రాష్ట్రంలో కూటమిపాలన ఉందని విమర్శించారు. బాబు ఎన్నికల వాగ్దానాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని దుయ్యబట్టారు. సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య మాట్లాడుతూ జగన్ పాలన బాబు పాలన రెండు ఒకే తానులో ముక్కలేనన్నారు. ప్రజా వ్యతిరేక పాలనలో ఇద్దరు ఘనులేనన్నారు. బాబు నిరుద్యోగ భృతి ఇంతవరకు ఇవ్వలేదని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించిన బాబు లోకేష్ ఈనాడు ఎందుకు అమలు చేస్తున్నారని ప్రశ్నించారు. రామాయపట్నం పోర్టు సాధన సోమశిల ఉత్తర కాలువ నిర్మాణం సిపిఐ పోరాట ఫలితమేనని అంకయ్య అన్నారు. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి మాలకొండయ్య మాట్లాడుతూ పి4 పథకంతో బాబు ఏపీ ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. ప్రజాస్వామ్యంపై జగన్ కి నమ్మకం లేదని అన్నారు. కరేడు భూములు 8500 ఎకరాలు ఇండోసోల్ కంపెనీకి ఇవ్వడం ప్రభుత్వ ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కరేడు భూములు ఇచ్చేందుకు రైతులు అంగీకరించడం లేదంటూ గ్రామసభలో ఏకగ్రీవంగా తెగేసి చెప్పిన తీర్మానం అమలు చేయాలని మహాసభ డిమాండ్ చేసింది. గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుతున్న పారిశుద్ధ కార్మికులకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ మహాసభలో తీర్మానం చేశారు. సభ ప్రారంభంలో సిపిఐ సీనియర్ నాయకులు డి ఆదినారాయణ జండా ఎగరవేశారు. సభ ప్రారంభంలో మృతవీరులకు సంతాపం తెలిపారు. సభకి అధ్యక్ష వర్గంగా పి బాలకోటయ్య వై ఆనందమోహన్ బొజ్జ చంద్రమోహన్ లు వ్యవహరించారు. సభలో ఎస్టియు రాష్ట్ర మాజీ నాయకులు ఆదినారాయణ కావలి నియోజకవర్గం సిపిఐ కార్యదర్శి నాగరాజు జిల్లా మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు కాకుమాను రవణమ్మ మహిళా సమాఖ్య అధ్యక్ష కార్యదర్సులు మెండ శైలజ ఓలేటి కల్పన ఏఐవైఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ దుర్గాప్రసాద్ దాసరి వెంకట్రావు సిపిఐ నాయకులు షేక్ హుస్సేన్ ఎన్ నరసయ్య ఎన్ రామారావు ఎఐటియుసి అధ్యక్షులు కే మురళి పి కోటేశ్వరరావు ఎం లక్ష్మీనారాయణ బి బాల బ్రహ్మాచారి ఉప్పుటూరి మాధవరావు కే రామూర్తి తదితరులు పాల్గొన్నారు. సభ ప్రారంభానికి ముందు సిపిఐ కార్యాలయం నుండి పామూరు బస్టాండ్ మహాసభ ప్రాంగణం వరకు డప్పులతో ప్రదర్శన జరిగింది.

# మద్యం తాగి వాహనం నడిపేవారు తస్మాత్ జాగ్రత్త

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఒక్కరికి జైలు శిక్ష

## పలువురికి జరిమనా కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్

**నమస్తే హైదరాబాద్ :** మద్యం సేవించి వాహనాలు నడిపితే కోదాడ ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు గురువారం రాత్రి కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తా ప్రాంతంలో వాహనాల తనిఖీలు చేపట్టారు..ఇందులో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో మద్యం సేవించి డ్రైవింగ్ చేస్తూ నలుగురు పట్టుబడినట్లు ఎస్సై మల్లేష్ తెలిపారు. పట్టుబడిన వారిని శుక్రవారం కోర్టులో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ ముందు హాజరపరచగా ఒకరికి ఒక్క రోజు జైలు శిక్ష రూ.2000 జరిమానా, అదేవిధంగా మద్యం సేవించిన మరో ముగ్గురికి రూ.6000/- జరిమానా విధిస్తూ జడ్జి తీర్పు చెప్పినట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ తెలిపారు..మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడే వారికి చలానాలు విధించడంతో పాటు కోర్టులోహాజరుపరుస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# కాబోయే తల్లులకు సూపర్ గుడ్‌న్యూస్.. బిగ్ అప్‌డేట్ ఇదిగో.



ఆంధ్రప్రదేశ్‌లో జనాభా పెంపు ఇప్పుడు ప్రభుత్వమే లక్ష్యంగా పెట్టుకుంది. పిల్లలు ఎందుకు కనలేరన్న చర్చలు ఏపీ రాజధానిలో మొదలయ్యాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాటల్లో చెప్పాలంటే %-% "ఇంకా ఎక్కువ మంది పిల్లలు కనేవాళ్లే నిజమైన దేశభక్తులు." ఆ మాటలకి ఇప్పుడు సర్కారు దారులు వేసే ప్రయత్నం చేస్తోంది. ఇప్పటి నుంచి ముగ్గురు లేదా అంతకన్నా ఎక్కువ మంది పిల్లలు కనేవారికి పలు రకాల ప్రయోజనాలు ఇవ్వాలనే పాలసీని రాష్ట్రం సిద్ధం చేస్తోంది. మొదటిగా %-% మూడో బిడ్డ పుట్టిన తల్లికి నగదు ప్రోత్సాహం ఇవ్వాలని చూస్తున్నారు. నాలుగో బిడ్డ పుడితే కూడా ఆస్తి పన్ను మినహాయింపు లాంటి అనేక ప్రోత్సాహకాలను కొనసాగించాలనేది యోచన.కొంతమందికి పిల్లలు పుట్టడంలో సమస్యలు ఉంటాయి. అలాంటి కుటుంబాల కోసం ప్రభుత్వమే ముందుకొస్తోంది. పిల్లలు పుట్టేలా చేసే ఐవీఎఫ్ చికిత్స చాలా ఖరీదైనది. ఒక్కసారి చికిత్సకు దాదాపు తొంభై వేల రూపాయలు ఖర్చవుతుంది. ఈ ఖర్చులో కనీసం కొంత భాగాన్ని ప్రభుత్వమే భరించాలన్నది ముసాయిదాలో ఉంది. ఇది ఎంతోమందికి ఉపయోగపడే నిర్ణయం. పిల్లల్ని చూసుకునే బాధ్యత తల్లిదండ్రులదే. కానీ ఉద్యోగం చేస్తున్న తల్లులైతే పరిస్థితి మరింత కష్టంగా మారుతుంది. అందుకే వారికి 'వర్క్ ఫ్రమ్ హోం' సౌకర్యం ఇవ్వాలని, మాతృత్వ సెలవును ఆరు నెలల నుంచి ఏడాదికి పెంచాలని ప్రభుత్వం చూస్తోంది. ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నవాళ్లకూ ఇదే వర్తించాలన్నదే లక్ష్యం. పిల్లల సంరక్షణకు 'క్రెచ్‌లు' %-% ఉద్యోగమే అవకాశంగా..ఉద్యోగం చేస్తూ పిల్లల్ని చూసుకోవడం చాలామందికి కష్టంగా మారుతోంది. అందుకే ప్రభుత్వ కార్యాలయాల్లోనూ, ప్రైవేట్ సంస్థల్లోనూ పిల్లల సంరక్షణ కోసం చిన్న చిన్న కేంద్రాలు అంటే క్రెచ్‌లు ఏర్పాటు చేయాలన్న యోచన ఉంది. వాటిలో పనిచేసేవారికి ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని చూస్తోంది. ఇప్పుడు ప్రతి కుటుంబం ఒకరు లేదా ఇద్దరితోనే ఆగిపోతోంది. అంతకంటే ఎక్కువమంది పిల్లలు కనడమే కాదు, ఆలోచించడం లేదు. అందుకే రాష్ట్రంలో జనాభా పెరగడం కాదు, తగ్గిపోతున్నది. జనాభా పెరగకపోతే కొన్నేళ్లలో వృద్ధులే ఎక్కువైపోతారు. పని చేసే వయస్సున్న వారు తక్కువవుతారు. అప్పటికి ముందు ఆ సమస్యను ఎదుర్కోవాలనే ఉద్దేశంతోనే ఈ పాలసీ. పిల్లలే భవిష్యత్తు %-% ప్రభుత్వం సంకల్పం..
పిల్లల సంఖ్య పెరిగేలా చేయడమే ఈ పాలసీ ఉద్దేశ్యం. మూడో బిడ్డకు తలొగ్గేలా కాకుండా, గౌరవంతో మద్దతిచ్చేలా పాలసీ ఉండాలని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. ఆ మేరకు కుటుంబ పోషణకు అవసరమైన మద్దతు ఇచ్చే ప్రయత్నాన్ని రాష్ట్ర ప్రభుత్వం బలంగా చేస్తుంది. అందుకోసమే ఇప్పుడు జనాభా నిర్వహణ డ్రాఫ్ట్ పాలసీని తయారు చేస్తుంది. అందులో ఈ అంశాలన్నింటినీ ప్రస్తావిస్తోంది. పిల్లలు అధికమైతే చదివించడం ఎలా? వారిని పెంచడం ఎలా.? వారిని పోషించడం ఎలా? అన్నది ప్రధానంగా అనేకమంది తల్లులు వ్యక్తం చేస్తున్న ఆవేదన. దానికి సొల్యూషన్‌గా పాలసీలో పరిష్కారం మార్గాన్ని చూపనుంది ప్రభుత్వం. అదే సమయంలో వర్కింగ్ ఉమెన్‌కి కావచ్చు, మిగతా పనిచేసే మహిళలకి ఇవ్వాల్సిన ప్రోత్సాహకాల పట్ల కూడా నిశితంగా పాలసీలో పేర్కొంటుంది ప్రభుత్వం. కచ్చితంగా ప్రతి ఒక్కరూ ఆకర్షితులయ్యేలా, అర్థం చేసుకునేలా ఈ పాలసీ ఉండబోతుందన్నది ప్రభుత్వం చెప్తున్న మాట.

# సినిమా



## బాలయ్యకు తల్లిగా, ప్రియురాలిగా, భార్యగా నటించిన ఏకైక హీరోయిన్ ఎవరో తెలుసా?

ఎన్టీఆర్ నట వారసుడిగా సినిమా ఇండస్ట్రీలోకి అడుగు పెట్టినా తనకంటూ ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు నందమూరి బాలకృష్ణ. లవ్, కామెడీ, యాక్షన్, ఫ్యామిలీ ఓరియంటెడ్ సినిమాలతో పాటు పౌరాణిక సినిమాలతోనూ బ్లాక్ బస్టర్స్ అందుకున్నారు బాలయ్య. పాండు రంగడు, శ్రీరామరాజ్యం, గౌతమీ పుత్ర శాతకర్ణి తదితర పౌరాణిక సినిమాల్లో బాలయ్య నటన విమర్శకుల ప్రశంసలు అందుకుంది. కేవలం నటుడిగానే కాకుండా రాజకీయ నాయకుడిగానూ సత్తా చాటుతున్నారు బాలయ్య. హిందూపురం ఎమ్మెల్యేగా వరుసగా మూడు సార్లు గెలిచి చరిత్ర సృష్టించారాయన. ప్రస్తుతం అఖండ తాండవం సినిమా షూటింగ్ లో బిజీగా ఉంటున్నారీ నందమూరి హీరో. గతంలో వచ్చిన బ్లాక్ బస్టర్ అఖండ సినిమాకు సీక్వెల్ గా ఇది తెరకెక్కుతోంది. మొదటి పార్ట్ ను తెరకెక్కించిన బోయపాటి శీనునే అఖండ సీక్వెల్ ను కూడా తెరకెక్కిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి రిలీజైన గ్లింప్స్ బాలయ్య అభిమానులను విపరీతంగ ఆకట్టుకుంది. ఇప్పటికే చాలా భాగం షూటింగ్ పూర్తి చేసుకున్న అఖండ పార్ట్ 2 దసరా కానుకాగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే మీకు ఈ విషయం తెలుసా? బాలయ్యకు ఒక హీరోయిన్ తల్లిగా, ప్రియురాలిగా, భార్యగా నటించింది. ఆమె మరెవరో కాదు బాలీవుడ్ అందాల తార టబు.

2002లో విడుదలైన యాక్షన్ ఎంటర్ టైనర్ 'చెన్నకేశవ రెడ్డి' చిత్రంలో టబు, బాలకృష్ణకు భార్యగా, తల్లిగా నటించి మెప్పించింది. ఈ చిత్రంలో బాలయ్య ద్విపాత్రాభినయం చేశారు. అప్పట్లో ఈ సినిమా భారీ విజయాన్ని సాధించింది. ఆ తర్వాత ఆరేళ్లకు, 2008లో వచ్చిన 'పాండురంగడు' సినిమాలోనూ బాలకృష్ణకు ప్రియురాలిగా నటించింది టబు. ప్రస్తుతం టాలీవుడ్ డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ డైరెక్షన్ లో విజయ్ సేతుపతి హీరోగా నటిస్తోన్న ఓ సినిమాల కీలక పాత్ర పోషిస్తోందీ అందాల తార. దీంతో పాటు బాలీవుడ్ సినిమాలు, వెబ్ సిరీస్ లతో బిజి బిజీగా ఉంటోందీ ముద్దుగుమ్మ.





## ఇదేదో అల్లాటప్పా ఆకు కూర కాదండోయ్.. ఆరోగ్యానికి బంగారంలాంటి ప్రయోజనాలు..!

ఆకు కూరలు ఆరోగ్యనిధిగా పరిగణిస్తారు. అలాంటి ఆకు కూరల్లో మనకు తెలియనివి చాలానే ఉన్నాయి. ఎందుకంటే..ఒక్కో ప్రాంతం, ఏరియాను బట్టి ఒక్కో ఆకు కూరను ఇష్టంగా తింటూ ఉంటారు. అలాంటిదే బతూవా. అవును బతూవానే.. ఈ ఆకు కూర.. ఆకులు బాతు కాలు ఆకారంలో ఉంటాయి. అందుకే దీనికి ఆ పేరు వచ్చిందని అంటారు. ఆయుర్వేద వైద్యంలోనూ దీనిని విరివిగా ఉపయోగిస్తారు. ఈ ఆకులలో ఐరన్, ఫాస్పరస్, విటమిన్లు ఎ, బి, సి పుష్కలంగా నిండిఉన్నాయి. అధిక మొత్తంలో విటమిన్లు, ఖనిజాలను కూడా కలిగి ఉంటుంది. బతువా ఆకు కూరలో ఎన్నో ఔషధ గుణాలు ఉన్నాయి. తరచూ బతూవా ఆకు కూరను తినటం వల్ల కలిగే లాభాలు తెలిస్తే అస్సలు విడిచిపెట్టరు%ౌ

%బతూవాను కేవలం ఆహారంగానే కాదు.. ఔషధంగా కూడా ఉపయోగిస్తారు. శరీరంలో వేడి నీటి పొక్కులు వస్తే బతువా ఆకును నులిపి గాయంపై రాస్తే ఫలితం ఉంటుంది. దీంతో స్కిన్ ఇరిటేషన్ త్వరగా తగ్గుతుంది. బతూవా తినడం వల్ల నోటిలోపల పుండ్లు తొలగిపోతాయని నిపుణులు చెబుతున్నారు. కిడ్నీ, మూత్ర సంబంధిత సమస్యలకు బతువా ఆకు రసంతో చేసిన జ్యూస్ తాగడం వల్ల మేలు జరుగుతుంది. మలబద్ధకం, పంటి నొప్పి, చిగుళ్ల వాపును తగ్గించడంలో కూడా ఈ ఆకును ఉపయోగిస్తారు. బతువా ఆకు జ్యూస్ తాగడం వల్ల కడుపులోని నులిపురుగులు చనిపోయి, కడుపు శుభ్రం అవుతుంది.

బతూవా జ్యూస్‌తో మూత్రవిసర్జన లేదా మూత్ర విసర్జన ప్రాంతంలో చికాకు సమస్యలు ఉంటే దూరం చేస్తుంది. ఇందుకోసం బతువా ఆకు రసంలో 2 టీస్పూన్ల జీలకర్ర పొడి ,టీస్పూన్ల నిమ్మరసం కలపి సిరప్ తయారు చేసుకోవాలి. ఈ సిరప్‌ను రోజుకు రెండుసార్లు తాగితే సమస్య పరిష్కారం అవుతుంది. ఇది కాలేయ సమస్యలకు కూడా మేలు చేస్తుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.



## వర్షాకాలంలో కాకరకాయను తప్పక తినాలట.. అందులోని చేదు ఒంటికి దివ్యౌషధం..!

అన్ని కూరగాయలలో కాకరకాయ అత్యంత చేదుగా ఉంటుంది. అందుకే చాలా మంది దీనిని తినాలంటే ఇష్టపడరు. కానీ వర్షాకాలంలో శరీర రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో, అనేక వ్యాధుల నుండి రక్షించడంలో ఈ కాకరకాయ అతి ముఖ్యమైనది అంటున్నారు ఆరోగ్యనిపుణులు. కాకరకాయలో పుష్కలమైన ఔషధగుణాలు నిండివున్నాయని చెబుతున్నారు. మధుమేహ వ్యాధిగ్రస్తులలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడమే కాకుండా, శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రిస్తుంది.

వర్షాకాలంలో జలుబు, ఫ్లూ, ఇతర ఇన్ఫెక్షన్లు చాలా త్వరగా కనిపిస్తాయి. కాకరకాయలో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు, పాలీఫెనాల్స్ వంటి పోషకాలు ఉంటాయి, ఇవన్నీ యాంటీఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. కాకరకాయలో చరాన్టిన్, పాలీపెప్టైడ్-పి, విసిన్ వంటి బయోయాక్టివ్ సమ్మేళనాలు ఉంటాయి. ఇవి ఇన్సులిన్‌ను అనుకరిస్తాయి. ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తాయి. వర్షాకాలంలో కాకరకాయను ఆహారంలో చేర్చుకోవడం వల్ల రక్తాన్ని శుద్ధి చేయడమే కాకుండా, శరీరం నుండి విషాన్ని మూత్రం ద్వారా బయటకు పంపుతుంది.

వర్షాకాలంలో మొటిమలు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, చర్మపు చికాకుకు కారణమవుతుంది. కాకరకాయ తింటే చర్మాన్ని శుభ్రంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. అంతేకాదు.. ఈ సీజన్లో కొన్నిసార్లు జీర్ణక్రియ మందగిస్తుంది. కాకరకాయ పిత్త స్రావాన్ని ప్రోత్సహిస్తుంది. కాలేయం నిర్విషీకరణ విధులను పెంచుతుంది.

## భారత జట్టులోకి ఐపీఎల్ బుడ్డోడు గ్రాండ్ ఎంట్రీ..



ఐపీఎల్, అండర్-19 టూర్‌లో తన విధ్వంసక బ్యాటింగ్‌తో విధ్వంసం సృష్టించిన యువ ఆటగాడు వైభవ్ సూర్యవంశీకి అరంగేట్రం చేసే అవకాశం లభించవచ్చు. న్యూజిలాండ్‌తో జరగనున్న 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు ముందు టీమ్ ఇండియా జట్టులో చేరవచ్చని అంటున్నారు. న్యూజిలాండ్‌తో టీమిండియా 5 టీ20 మ్యాచ్‌లు ఆడనుంది. ఫ్యూచర్ టూర్ ప్లాన్ (%ఖీూ%) ప్రకారం, %ు%20 ప్రపంచ కప్ 2026 కి ముందు భారత్, న్యూజిలాండ్‌తో 5 మ్యాచ్‌ల %ు%20 సిరీస్ ఆడుతుంది. రెండు జట్లు ఈ సిరీస్‌ను ప్రపంచ కప్‌నకు సన్నాహకంగా తీసుకోవచ్చు.

ఈ సిరీస్ జనవరి 21 నుంచి ప్రారంభమవుతుంది. చివరి మ్యాచ్ జనవరి 31న తిరువనంతపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో జరుగుతుంది. భారత జట్టుకు సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. యువ ఓపెనర్ శుభ్‌మాన్ గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ఎంపిక చేసే అవకాశం ఉంది.

వైభవ్ సూర్యవంశీ అరంగేట్రం..!

14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ న్యూజిలాండ్‌తో జరిగే స్వదేశీ సిరీస్‌లో టీమ్ ఇండియా జట్టులో ఎంపికయ్యే అవకాశం ఉంది. ఈ యువ ఆటగాడు తన విధ్వంసక బ్యాటింగ్‌తో ఎంతగానో ఆకట్టుకున్నాడు. వైభవ్ ఐపీఎల్ 2025లో వెలుగులోకి వచ్చాడు. ఐపీఎల్‌లో అతి తక్కువ సమయంలో అత్యంత వేగవంతమైన సెంచరీ చేసిన రికార్డును అతను సృష్టించాడు. గుజరాత్ టైటాన్స్‌పై 35 బంతుల్లో సెంచరీ చేసి చరిత్ర సృష్టించాడు. ఇటీవలే అతను అండర్-19 జట్టులోకి ఎంపికయ్యాడు. అక్కడ అతను ఇంగ్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అందుకే వైభవ్‌ను భారత జట్టులోకి అరంగేట్రం చేయమని కోరారు. ఇటువంటి పరిస్థితిలో, సెలెక్టర్లు ఈ 14 ఏళ్ల ఆటగాడిని న్యూజిలాండ్‌తో జరిగే టీ20 సిరీస్‌లో చేర్చుకోవచ్చు. మాజీ కోచ్ రవిశాస్త్రి ఇప్పటికే ఈ ఆటగాడి అరంగేట్రం గురించి అంచనా వేశారు. ఇది ఈ పర్యటనలో నిజమని తేలవచ్చు.

పృథ్వీ షా 5 సంవత్సరాల తర్వాత తిరిగి వస్తాడా?

టీం ఇండియా స్టార్ బ్యాట్స్‌మన్ పృథ్వీ షా చాలా కాలంగా అంతర్జాతీయ క్రికెట్‌కు దూరంగా ఉన్నాడు. సీనియర్ ఆటగాళ్ల పదవీ విరమణ తర్వాత, పృథ్వీ షా ఇప్పుడు 5 సంవత్సరాల తర్వాత భారత జట్టులోకి తిరిగి రావచ్చు. షా ప్రతిభావంతులైన ఆటగాళ్లలో ఒకడిగా నిలిచిన సంగతి తెలిసిందే.

అతను దూకుడుగా బ్యాటింగ్ చేయడానికి ఇష్టపడతాడు. కొత్త బంతితో పవర్‌ప్లేలో త్వరగా పరుగులు సాధించగల సామర్థ్యం అతనికి ఉంది. అతను 2021 సంవత్సరంలో శ్రీలంకతో జరిగిన తన చివరి అరంగేట్ర మ్యాచ్ ఆడాడు. అది అతని కెరీర్‌లో చివరి మ్యాచ్ అని నిరూపితమైంది.

న్యూజిలాండ్ టీ20 సిరీస్‌కు టీమిండియా ప్రాబబుల్ టీం: సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), పృథ్వీ షా, వైభవ్ సూర్యవంశీ, శుభ్‌మన్ గిల్, తిలక్ వర్మ, సాయి సుదర్శన్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, ధ్రువ్ జురెల్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అవేష్ కుమార్, హర్షిత్, రవీ బిష్ణోయ్, ముకేహర్షిత్, జె. శర్మ, ఖలీల్ అహ్మద్.



Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..